



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

మళ్లీ 'బండ' బాదుడు..

- మరో సారి రూ.50 పెంపు - రూ.1158కి చేరిన గృహ వినియోగ సిలిండర్ ధర - సామాన్యులపై పెను భారం



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

సామాన్యులపై మరో సారి బండ బాదుడు పడింది. గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం మరో సారి రూ.50 పెంచడంతో గృహ వినియోగ సిలిండర్ ధర రూ.1158కి చేరింది. దీంతో సామాన్యులపై భారం పెరుగుతూనే ఉంది...

వంట గ్యాస్ ధర అంతకంతకూ మండుతూనే పోతోంది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పేరుతో గ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ పోతుండటంతో సామాన్యులపై భారం పడుతూనే ఉంది. గ్యాస్ ధర మరో సారి రూ.50 పెంచడంతో మొన్నటి దాకా రూ.1108గా ఉన్న గృహ వినియోగానికి వాడే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర ఏకంగా రూ.1158కి చేరింది. సామాన్యులపై గ్యాస్ భారం పెరిగింది. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కిలోల వంట గ్యాస్ ధర రెండేళ్లలోనే ఏకంగా రూ.266 మేర పెరిగింది. సిలిండర్ ధర 2021 జనవరిలో రూ.748.5 ఉండగా రూ.75.50 పెంచారు. దాంతో రూ.824కు చేరింది. మార్చిలో మళ్లీ రూ.50 పెంచడంతో రూ.874కు పెరిగింది. ఏప్రిల్‌లో రూ.10 తగ్గి రూ.864కు చేరింది. జులైలో మళ్లీ రూ.25.5 పెరగడంతో రూ.889.5కు, ఆగస్టులో రూ.25 పెరగడంతో 914.5కు, తరువాత సెప్టెంబర్‌లో రూ.25, అక్టోబర్‌లో రూ.15 పెంచడంతో రూ.954.5కు చేరింది. ప్రస్తుత రూ.50 పెంపుతో రూ.1158కి చేరింది. ధరలను అదుపులో పెట్టాల్సిన ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరో వైపు వంట గ్యాస్ సబ్సిడీని కూడా గాలికి వదిలేశారు. సాధారణంగా వంట గ్యాస్ ధర పెరిగే కొద్ది సబ్సిడీ మొత్తం కూడా పెరగాల్సి ఉంది. ఆ సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం, చమురు కంపెనీలు వినియోగదారుడికి చెల్లించాలి. కరోనా సమయం నుంచి వంట గ్యాస్ సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం వినియోగదారుడి బ్యాంకు ఖాతాలో జమచేయడం లేదు. చమురు కంపెనీలు సబ్సిడీ రూపంలో రూ.41 మాత్రమే చెల్లిస్తోంది.

జిల్లాపై రూ.3.5 కోట్ల అదనపు భారం

సాధారణంగా సరాసరిన 40 రోజులకు ఒక గ్యాస్ సిలిండర్‌ను వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో దాదాపు 7 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో 44వేల దీపం కనెక్షన్లు కూడా ఉన్నాయి. తాజాగా సిలిండర్‌పై మరో సారి రూ.50 పెంచడంతో జిల్లాలోని గ్యాస్ వినియోగదారులపై రూ.3.5 కోట్ల అదనపు ఆర్థిక భారం పడనుంది. జిల్లాలోని గ్యాస్ వినియోగదారులందరూ కలిసి ఇప్పటి వరకూ సరాసరిన రూ.72.81 కోట్లు గ్యాస్ కోసం ఖర్చు చేస్తుండగా ధర పెంపుతో ఆ ఖర్చు రూ. కు పెరిగింది.

బుకింగ్ రోజు ఓ రేటు..డెలివరీ రోజు ఇంకో రేటు

గ్యాస్ ధర బుకింగ్ రోజు ఓ రేటు ఉండగా ఇంటికి సిలిండర్ డెలివరీ ఇచ్చే రోజుకు ఇంకో రేటుకు మారిపోయింది. గ్యాస్ ధరల పెంపు బుధవారం తెల్లవారుజాము నుంచి అమల్లోకి రావడంతో మంగళవారం ఉదయం బుకింగ్ చేసిన సమయంలో పాత ధర రూ.1108 చూపించింది. బిల్ తీసి బుధవారం ఉదయం సిలిండర్ ఇచ్చే సమయానికి కొత్త ధర రూ.1158గా బిల్‌లో వచ్చింది.

మోయలేని భారాలు వేస్తున్నారు



- పి.నిర్మల, శ్రామిక మహిళా సంఘం కన్వీనర్.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల మీద ధరలు పెంచుతూ ప్రజల మీద మోయలేని భారాలు వేస్తున్నారు. గ్యాస్ ధర రూ.50 పెరుగుతూనే ఉంది. గ్యాస్ కొని వంట చేసుకుని తినే పరిస్థితి లేదు. ఒకపక్క పెట్రోలు, డీజిల్ ధరలు పెంచుతూ పోవడంతో వాటి ప్రభావం నిత్యావసర ధరలపై పడుతోంది. మోడీ, జగన్ జోడీల ప్రభుత్వంలో ప్రజలు ఒక్క పూట తిని పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజలు చైతన్యవంతులై రాబోయే కాలంలో ఎన్నికల్లో ఓటుకు నోటు తీసుకోకుండా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మధ్య తరగతి కుటుంబాలు బతకడం కష్టం



- లక్ష్మీ, గృహిణి, లక్ష్మీ నగర్.

ప్రతి ఒక్క వస్తువు ధర పెరుగుతూ పోతోంది. మధ్య తరగతి కుటుంబాలు పనులు లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. కూలీ మాత్రం పెరగడం లేదు. బతకడం కష్టంగా ఉంది. వారంలో మూడు రోజులు పని ఉంటే మిగతా రోజులు ఆ కూలీతోనే తిండికి కావాల్సిన వస్తువులు కొనాలంటే ఏమాత్రం సరిపోవడం లేదు. ఉపాధి పనులు కనిపించి ప్రభుత్వాలు ఆదుకోవాలి. గ్యాస్ ధరలు పెరగడంతో మళ్లీ కట్టెలు తెచ్చుకొని వండుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. సామాన్య ప్రజల పరిస్థితులను గమనించి వెంటనే గ్యాస్ ధర తగ్గించాలి.

ఎమ్మెల్సీ ఎన్నికల
నిర్వహణకు ఏర్పాట్లు

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.కోటేశ్వరరావు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి వివరించారు. బుధవారం విజయవాడ నుండి ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ స్లిప్స్ ప్రింటింగ్, పంపిణీ, మెటీరియల్ ప్రోక్యూర్మెంట్, ప్రిసైడింగ్ ఆఫీసర్లు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ, వెబ్ కాస్టింగ్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్, బందోబస్త్ ప్లాన్, ఆధార్ కలెక్షన్, పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ ట్రైనింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎన్నికల నిర్వహణపై చేపట్టిన చర్యలను సిఇఒ కు వివరించారు. జిల్లాలో గ్రాడ్యుయేట్ ,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 67024 మంది ఓటర్లు ఉన్నారని, ఇందుకు సంబంధించి ఓటర్ స్లిప్పులను ప్రింట్ చేయడం జరిగిందన్నారు. ఈ స్లిప్‌లను బిఎల్‌ఒల ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. 8వ తేదీ లోపు పంపిణీ కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. లోకల్ అథారిటీస్ ఎన్నికలకు సంబంధించి 594 ఐడి కార్డులు సిద్ధం చేశామన్నారు. మెటీరియల్ ప్రింటింగ్, ప్రోక్యూర్ మెంట్ ఈ నెల 6 వ తేదీ లోపు పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల నిర్వహణకు 144 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 141 మంది ఎపిఒలను నియమించామన్నారు. వీరికి ఈనెల 2,6 తేదీల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి 74 పోలింగ్ స్టేషన్లు, టీచర్స్ ఎమ్మెల్సీ కి 27 పోలింగ్ స్టేషన్లు, లోకల్ అథారిటీస్‌కు సంబంధించి ఆరు పోలింగ్ స్టేషన్లు, అన్నింటిలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులతో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. లోకల్ అథారిటీస్ ఎన్నికల లకౌంటింగుకు సంబంధించి ఐదు మంది తహసిల్దార్లను గుర్తించామన్నారు. వారికి ఐదవ తేదీన శిక్షణ ఇస్తామన్నారు. లోకల్ అథారిటీస్‌కు సంబంధించి సిల్వర్ జూబ్లీ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు నలుగురు తహసీల్దార్లను అనంతపురం జిల్లాకు పంపామన్నారు. పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై గురువారం శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. 72 శాతం ఆధార్ కలెక్షన్ జరిగిందని, త్వరలో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని వివరించారు. జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 104 పోలింగ్ స్టేషన్లలో 56 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు కాగా, 48 సాధారణ పోలింగ్ స్టేషన్ లుగా గుర్తించామన్నారు. లొకేషన్ ల వారీగా 49 కి గాను 27 క్రిటికల్, 22 నార్మల్ లొకేషన్ లుగా గుర్తించామన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ ,మొబైల్ టీములు స్టాటిక్ బందోబస్తు టీములు ఏర్పాటు చేశామని వివరించారు. స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్ల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్‌ఒ నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

పోతుల నాగరాజును గెలిపించండి

- సిఐటియు రాష్ట్ర నాయకులు గౌస్ దేశాయి

ప్రజాశక్తి- వెల్దుర్తి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు గెలిపించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్ దేశాయి కోరారు. వెల్దుర్తి సిఐటియు ఆఫీసులో సిఐటియు మండల అధ్యక్షులు రాజు అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్‌దేశాయి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడారు. శాసనమండలిలో ప్రజా సమస్యలపైన ప్రశ్నించే అభ్యర్థులు ఎవరైనా ఉన్నారంటే అది పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులే అని తెలిపారు. మేధావులు వెళ్లాల్సిన శాసనమండలి స్థానాలకు అధికార ప్రతిపక్ష పార్టీలు రాజకీయ పార్టీల ఎన్నికలుగా మార్చడం సరైనది కాదని తెలిపారు. ఉద్యమ ప్రస్థానం కలిగిన పిడిఎఫ్ బలపరిచిన పోతుల నాగరాజుకు 196 ప్రజాసంఘాలు మద్దతునిస్తున్నాయని తెలిపారు. కార్మికులకు రైతులకు నిరుద్యోగులకు ఉద్యోగులకు సంబంధించిన అంశాలను శాసనమండలి దృష్టికి తీసుకెళ్లడానికి సరైన ఆయుధం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు అని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులు బిసి సంఘాలు ప్రజా సంఘాలు ప్రతి ఓటర్‌ను కలిసి ఉద్యమ ప్రస్థానం కలిగిన నాయకులకే ఓటు వేయమని అభ్యర్థించాలన్నారు. అనంతరం తహశీల్దార్, ఎంపిడిఒ, వైకెపి-వెలుగు, ఎన్ఆర్ఇజిఎస్, బ్యాంకులు, విద్యా సంస్థలు తిరిగి పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజు, కత్తి నరసింహా రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. సిఐటియు మండల కార్యదర్శి రామనాయుడు, సిఐటియు నాయకులు మధు శేఖర్, మోటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాముడు, మధు, ప్రజా సంఘాల నాయకులు మద్దిలేటి, అంజి, పెద్ద యేసు మల్లి, మారెన్న పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గౌస్‌దేశాయి

వంద శాతం ఉత్తీర్ణతకు కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మండల విద్యా శాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులతో పదవ తరగతి పరీక్షల అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. గరిష్టంగా ఒక నెల మాత్రమే సమయం ఉన్నందున ఈ అంశంపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. టీచర్లు తెల్లవారుజామున , రాత్రి సమయంలో ప్రత్యేక తరగతులు చాలా బాగా నిర్వహిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు కృషి చేస్తేనే మన జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించగలమన్నారు. జిల్లాలో 2022-2023 సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల ద్వారా 22791 మంది విద్యార్థులు హాజరుకానున్నారు అన్నారు. టీచర్లు సబ్జెక్ట్ వైస్‌గా గ్రూప్ ఏర్పాటై తయారు చేసిన మెటీరియల్‌ను విద్యార్థులకు త్వరగా ఇవ్వాలని విద్యాశాఖాధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఎబిసిడి గ్రేడ్ ల ప్రకారంగా విద్యార్థులను విభజించి ఉన్నారని అందులో సి,డి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను ఎ,బి గ్రేడ్ లోకి తీసుకొని రావడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సి,డి గ్రేడ్ లో ఉన్న విద్యార్థులు ఏసబ్జెక్టులో వీక్ గా ఉంటారో గమనించి సబ్జెక్ట్ వైస్‌గా గ్రూప్‌లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. ఎ గ్రేడ్ విద్యార్థి ఇళ్లు అయిన పాఠశాలకు దూరంగా ఉంటే విద్యార్థి తల్లిదండ్రులతో చర్చించి వారికి ఇష్టం ఉంటే విద్యార్థిని తాత్కాలికంగా వసతి గృహాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా హెడ్ మాస్టర్లు, మండల విద్యాశాఖాధికారులతో వారు పాఠశాలలో 10 వ తరగతి పరీక్షల పట్ల చేపడుతున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ పిఒ వేణుగోపాల్, జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు సూర్య ప్రతాపరెడ్డి, శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు



పోలీసుల అదుపులో గిడ్డయ్య

అక్రమ అరెస్టులను ఖండించండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విజయవాడ మహాధర్నాకు వెళ్తున్న సిపిఐ నాయకులను అరెస్టు చేసి నిర్బంధించడం దారుణమని, అ రెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పేర్కొన్నారు. కర్నూలు టిడ్కో గహాలను లబ్ధిదారులకు స్వాధీన పరచాలని, జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ..1.80 లక్షల నుండి రూ.5 లక్షలకు పెంచాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి మార్చి 2న విజయవాడ లో ధర్నా చౌక్ దగ్గర మహాధర్నాలో పాల్గొనడానికి కర్నూలు జిల్లా నుండి సిపిఐ ప్రజాసంఘాల నాయకులు, గృహాల లబ్ధిదారులు పోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఎక్కడి వారిని అక్కడ గృహనిర్బంధాలు చేయడం, అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లలో నిర్బంధించడం దారుణమన్నారు. పత్తికొండలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, మండల కార్యదర్శి రాజాసాహెబ్ , సహాయ కార్యదర్శి రంగన్న లను, కర్నూలు లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.జగన్నాథం, సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి, ఆస్పరిలో మండల కార్యదర్శి విరుపాక్షితో పాటు 10 మందిని, పెద్దకడబూరులో మండల కార్యదర్శి బి.వీరేష్ తోపాటు ఆరుగురిని అక్రమ అరెస్టు చేశారు. మేధావులు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాస్వామ్యవాదులు అందరూ అక్రమ అరెస్టులను ఖండించాలని కోరారు.

పత్తికొండలో సిపిఐ నాయకులు అరెస్టు

పత్తికొండ: జగనన్న గృహ నిర్మాణాలకు రూ.ఐదులక్షల ఇవ్వాలని, టెడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుతూ చలో విజయవాడకు బయలుదేరుతున్న సిపిఐ నాయకులను పత్తికొండ పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గృహ నిర్మాణాలకు ఇచ్చే రూ.1,80,000 ఏమాత్రం సరిపోవని, ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలంటే ఉచితంగా ఇసుక, సిమెంటు ఇచ్చి రూ.ఐదు లక్షల వరకు పెంచి ఇవ్వాలని, టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

సి బెళగల్ మండలంలో 'అవీ - ఇవీ'

ప్రజాశక్తి- సి బెళగల్

మండలంలోని కష్టాదొడ్డిలో పెద్దమ్మ దేవర ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. బెళగల్ ఎస్సై పీరయ్య గట్టి చర్యలు చేపట్టారు. బురాన్ దొడ్డిలో గోకారమయ్య తాత గంధం వైభవంగా జరిగింది. భక్తులకు అధికారులు సౌకర్యాల కొరత లేకుండా చేశారు.పలుకుదొడ్డిలో బడేశా ఖద్రి తాత ఉరుసు సందర్భంగా భక్తులు భారీగా దర్గాను సందర్శించి మొక్కులు తీర్చుకొన్నారు.

కొంతలపాడులో ఆటో రివర్స్ పందాలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్ మండలం కొంతలపాడు గ్రామంలో శ్రీ అంబాసిత యాగంటి స్వామి తిరుణాల సందర్భంగా సిఐటియు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఆటో రివర్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు జి.శ్రీధర్, ఎస్.షాజహాన్, కొంతలపాడు గ్రామ సర్పంచి కె. మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల ప్రజల్లో ఐక్యమత్యం ఏర్పడడానికి అవకాశం ఉందని వారన్నారు. గ్రామాల్లో ఆటో కార్మికులు ప్రజలతో సత్‌సంబంధాలు ఉండే జీవనోపాదులు మెరుగుపడతాయన్నారు. గెలుపు ఓటములు సహజమని ఇలాంటి ఆటల పోటీలు పండగల సందర్భంగా జరపాలని సూచించారు. . ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు మొదటి బహుమతి పాలకొల్లు రవి రూ.5016, రెండవ బహుమతి లొద్ది పల్లె ఇమ్మానుయేలు రూ 3016, మూడవ బహుమతి లొద్ది పల్లె రాజేష్ రూ.2016 గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కొంతలపాడు ఆటో యూనియన్ సభ్యులు గోరంట్ల, జగదీష్ గౌడ్, కె.నారాయణ, కె.నాగ శేషులు, బి నాగన్న, సి మల్లి తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంబిస్తున్న నాయుల

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపునకు విస్తృత ప్రచారం



పిడిఫ్ అభ్యర్థుల తరుపున ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగ సమస్యలపై చట్టసభలలో మాట్లాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని బ్యాంకులు, స్కూళ్లలో ఎమ్మెల్సీ అభ్యర్థులైన టీచర్ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి, నిరుద్యోగుల గొంతుకైనా పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులతో మాట్లాడిన శేఖర్ ఈనాడు బ్యాంకింగ్ రంగం అంత కూడా కుదేలవుతున్న సందర్భంగా ప్రజల పక్షాన బ్యాంకు ఉద్యోగుల పక్షాన టీచర్ల సమస్యల పక్షాన మాట్లాడే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు లేకపోవడం చాలా ప్రమాదకరమన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగులో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నర్సింహారెడ్డికి వరుస క్రమంలో మూడో నెంబర్ దగ్గర కత్తి నరసింహారెడ్డి పేరు ఉంటుందని, మొదటి ప్రాధాన్యతను ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

ప్రజా సంఘాల నాయకులు కల్లూరులో విస్తృత ప్రచారం

కర్నూలు హాస్పిటల్ : ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగుల సమస్యల పై గళమెత్తె పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజును గెలిపించాలని ఎఐఎస్ఎఫ్ ప్రజా సంఘాల నాయకులు బుధవారం కల్లూరులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో పిడిఎఫ్ బలపరుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలన్నారు.

నాగరాజును గెలిపించాలని విస్తృత ప్రచారం

గూడూరు : కోడుమూరు ,అనం తపురం కర్నూలు పట్ట భద్రులు నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పోతుల నాగరాజును అఖండ మెజార్టీని గెలిపించాలని సిఐటియు, యుటిఎఫ్ ఆధ్వర్యంలో భట్ట భద్రుల ఇంటింటికి తిరిగి ప్రచా రం చేశారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు మారెప్ప, హనుమంతు, కేశన్న, సిఐటియు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ మాట్లాడారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గతంలో మాజీ ప్రభుత్వ ఉపాధ్యాయుడని ఇటు కార్మికులు, ప్రజలు, ఉపాధ్యాయుల కోసం చేసిన ఘనత పోతుల నాగరాజుకు ఉందని తెలిపారు. ఇటువంటి నాయకుడిని అభ్యర్థిని మనం గెలిపించాలని ఆయన గతంలో 2007లో సామాజిక ఉద్యమాల కోసం ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి 2012లో మహాత్మా పూలే చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు మహిళ ఉపాధ్యాయులకు చదువుల తల్లి పేరుతో అవార్డులు ఇచ్చారని తెలిపారు. అలాగే 2017లో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆర్‌పిఎస్ సంస్థలు ఏర్పాటు చేసి ఆర్‌పిఎస్ ద్వారా నిరుద్యోగ ఉద్యోగ సమస్యలు సిపిఎస్ రద్దు కోసం క్రియ శీలకంగా పాల్గొన్నారని తెలిపారు. డాక్టర్ పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు.



నాగరాజును గెలిపించాలని గూడూరులో ప్రచారం చేస్తున్న యుటిఎఫ్ నాయకులు



బస్సుసెల్టర్ కోసం స్థలాన్ని పరిశీలించిన సిపిఎం నాయులు

ఓర్వకల్లులో బస్సు సెల్టర్‌ను నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు బస్టాండ్ సమీపంలో కర్నూలు వైపు వెళ్లే బస్టాపు వద్ద బస్ షెల్టర్ నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి పి.నాగన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాప్ ప్రాంతాలను సిపిఎం ఆధ్వర్యంలో స్థానికులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ హైవే నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడిచిపోతున్నా కర్నూలు వైపు వెళ్లే దారిలో బస్సు సెల్టర్ నిర్మాణం చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఎండ కాలం, వానకాలం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రయాణికుల్లో అనారోగ్యంగా ఉన్నటువంటి వారు ముసలి వాళ్లు బస్సు కోసం నిలబడి ఉండలేక నానా తంటాలు పడుతున్నారని అన్నారు. కనీసం ప్రయాణికులకు నీడ వసతి కూడా లేకపోవడంతో ఎండాకాలం హోటళ్ల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. గత సంవత్సర కాలంగా బస్సు సెల్టర్ నిర్మిస్తామని ఆ ప్రదేశంలో ఉన్న చిన్న వ్యాపారస్తులను ఖాళీ చేయించి ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తక్ష ణమే బస్సు సెల్టర్ నిర్మించాలని ప్రయాణికులకు కూర్చోవడానికి సౌకర్యాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. స్థాని కులు శ్రీరాములు, సయ్యద్ బాషా, రహ్మద్‌బాష ప్రయా ణికులు తదితరులు పాల్గొన్నారు.



పథకాల అమలులో పురోగతి సాధించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి -సి బెళగల్

సంక్షేమ పథకాల అమలులో పురోగతిని క్షేత్రస్థాయిలో సాధించాలని ఎంపిడిఒ రాముడు సిబ్బందికి ఆదేశించారు. బుధవారం పోలకల్ సచివాలయం - 3 లో తనిఖీ చేసి సమీక్షించారు. ప్రతి రోజు 3 గంటల నుండి 5 వరకు స్పందన నిర్వహించి వచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి మంచి సేవలందించాలని సూచించారు.

ఓటర్లకు ఇబ్బంది కలుగకూడదు

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ - పోలింగ్ కేంద్రాల తనిఖీ

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ఓట్లు వేయడానికి వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారు. బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోసిగిలోని జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు విషయంపై తహశీల్దార్ రుద్ర గౌడ్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తాగునీరు, విద్యుత్ సరఫరా తదితర విషయాల్లో జాగ్రత్త వహించాలని సూచించారు. అనంతరం మండలంలోని జుమ్మలదిన్నె గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులకు సచివాలయాల ద్వారా సర్వీసులను పెంచాలని ఆయా శాఖల అధికారులకు తెలియజేశారు. ఆర్ఐ తిక్క స్వామి, సర్వేయర్ బసవరాజు పాల్గొన్నారు.


కోసిగిలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

కౌతాళం: ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పరిశీలించారు. ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, ఎంపిడిఒ జగన్మోహన్ రెడ్డిని ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్నందున పోలింగ్ కేంద్రాలతో పాటు సిబ్బంది కూడా సిద్ధంగా ఉండాలన్నారు. ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, ఆర్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.


కౌతాళంలో కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

విద్యుత్ శాఖలో మాయాజాలం...

- పదోన్నతి పొందినా పెరగని పే స్కేలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని డివిజనల్ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల దిగువ స్థాయి ఉద్యోగులు ఆర్థిక ప్రయోజనాలు కోల్పోతున్నారు. పదోన్నతి పొంది 8 నెలలు గడిచినా పాత పే స్కేలు వేతనమిస్తూ మాయాజాలం చేస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. న్యాయం చేయాల్సిన ఉన్నతాధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుండడంతో తమ సమస్యలు ఎవరితో చెప్పుకోవాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు.

పదోన్నతి పొందినా వర్తించని పే స్కేలు

ఆదోని డివిజనల్ విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయ పరిధిలో అకౌంట్ సెక్షన్ అధికారులు మాయాజాలం ప్రదర్శిస్తున్నారని ఉద్యోగులు చెబుతున్నారు. అసిస్టెంట్ లైన్‌మేన్ నుంచి లైన్‌మేన్‌గా పదోన్నతి పొందిన ఉద్యోగులకు సాంకేతిక కారణాలు చూపి 8 నెలల నుంచి వేతనాలు పెంచకుండా, టిఎ వర్తింపజేయడం లేదు. ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి దాపురించింది. డివిజన్ పరిధిలోని ప్రవీణ్ కుమార్, హనుమేష్, శ్రీనివాసులు లైన్‌మేన్లుగా పదోన్నతి పొందారు. 8 నెలల నుంచి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఆప్షన్ కాపీ ఇవ్వలేదని సాకు చూపి ఆర్థికంగా నష్టపోయేలా చేసినట్లు యూనియన్ నాయకులు పేర్కొంటున్నారు. విద్యుత్ శాఖలో అవినీతి, అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుందని, తమ మాటే వేదమని కొందరు జులుం ప్రదర్శిస్తున్నారని చెబుతున్నారు.


ఆదోని విద్యుత్ భవన్

హెచ్‌ఆర్ చెల్లింపుల్లో కూడా వివక్షత

ఉద్యోగం చేసే చోట నివాసం ఉండడం లేదని ఉద్యోగులకు హౌస్ రెంట్ నిలిపివేసినట్లు తెలిసింది. అందులో కూడా వారికి అనుకూలమైన వారికి ఇస్తూ, మరికొందరికి మాత్రం మొండి చేయి చూపుతూ మానసిక ఆందోళనకు గురి చేస్తున్నట్లు సమాచారం. 6 నుంచి 8 నెలల వరకు హెచ్‌ఆర్ నిలుపుదల చేశారని, ఒత్తిడి చేయగా అరకొర ఇచ్చారని చెబుతున్నారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని డివిజన్ అధికారి దృష్టికి తీసుకెళ్లే సాహసం చేయలేక ఉన్నదాంట్లోనే సర్దుకోవాల్సిన పరిస్థితి ఉందని పేర్కొంటున్నారు.

ఫిటికాల్ వీరుల్లు వ్యవహరిస్తున్నారు...

ఆదోని డివిజనల్ విద్యుత్ కార్యాలయంలో కొందరు ఉద్యోగులు ఎక్కువ కాలం కుర్చీలో ఉండడం వల్ల వారి ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుందని పలువురు చెబుతున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్ కుమార్ బదిలీ అయి నెల రోజుల్లోనే తిరిగి ఇక్కడికి రావడంలో ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం

- ఈరన్న, యుటియు గౌరవాధ్యక్షులు, ఆదోని



ఆదోని డివిజన్ విద్యుత్ శాఖలో దిగువ స్థాయి ఉద్యోగుల పట్ల ఉన్నతాధికారులు కక్ష సాధింపు ధోరణి అవలంభిస్తున్నారు. అనుకూలంగా లేకపోతే ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతీస్తున్నారు. ఫిర్యాదులు సాకు చూపి మెమోలు ఇస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారు. కార్యాలయంలో జరుగుతున్న బాగోతం గురించి సమాచార హక్కు చట్టం కింద కోరినా సరైన సమాధానం ఇవ్వడం లేదు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న అధికారుల వివరాలు మా దగ్గర ఉన్నాయి. వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.

డాక్యుమెంట్స్ పోయినవి

ఆదోని పట్టణంలో పెద్ద మసీద్ వద్ద బైక్‌లో వెళ్తున్న సమయంలో ప్లాట్ డాక్యుమెంట్ నెంబర్ 2503/1983,ప్లాట్ నెంబర్ 10 సర్వేనెంబర్ 235/ఎ 235/బి గల డాక్యుమెంట్స్ మిస్‌అయిపోయినవి. దీని కోసం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో 25/2/2023న పిర్యాదు చేశాము. మా నాన్నపేరు ఆలూరు మహ్మద్ బాషా (లేట్) గా ఉంది. దొరికిన వారు ఆలూరు ఫరూక్ బాషా సెల్ : 9000367520కు అందజేయగలరు.

సకాలంలో కార్యాలయాలకు చేరుకోవాలి

- ఎంపిడిఒ సుధాకర్ రాజు

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వర్తించే ప్రతి అధికారి కూడా సకాలంలో చేరుకోవాలని ఎంపిడిఒ సుధాకర్ రాజు సచివాలయ సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని గుమ్మనూరు గ్రామంలో సచివాలయాన్ని తనిఖీ చేసి, సచివాలయ సిబ్బంది పని తీరును, రికార్డులను పరిశీలించారు. లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సచివాలయానికి వచ్చే ప్రతి దరఖాస్తునూ పూర్తిగా పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు. సకాలంలో కార్యాలయానికి రావడం లేదని ప్రజల నుంచి సమాచారం వస్తోందని, అలాంటి పొరపాట్లకు తావు లేకుండా సకాలంలో కార్యాలయానికి వచ్చి విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆలస్యంగా వచ్చే వారిపై ఉన్నతాధికారులకు తెలియజేసి నోటీసులు అందజేస్తామని హెచ్చరించారు. సర్పంచి లక్ష్మీదేవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పింఛన్లను అందజేస్తున్న ఎంపిడిఒ సుధాకర్ రాజు

టిడిపి అభ్యర్థిని గెలిపించాలి

- కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి

ప్రజాశక్తి - ఆదోని

నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని టిడిపి కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి కోరారు. బుధవారం మండలంలోని ధణాపురం, చాగి, నాగనాథనహళ్లి గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి పట్టభద్రుల ఓటర్లను కలిసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. మారుతీ నాయుడు, బుద్ధారెడ్డి, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, వెంకటేష్, సుబ్బు, గోపాల్, అంజి, ఐసి.రామకృష్ణ, వీరేష్, మహ్మద్, రవికృష్ణ, రమేష్, మల్లికార్జున, రాఘవేంద్ర, శ్రీరామ్, రాము, చక్రవర్తి, విశ్వనాథ్ గౌడ్, సుబ్బారెడ్డి, నర్సప్ప, జయరాం పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న భూపాల్

'ర్యాగింగ్, మత్తు పదార్థాల వాడకం చట్టరీత్యా నేరం'

మంత్రాలయం : కళాశాలల్లో ర్యాగింగ్ చేయడం, మత్తు పదార్థాల వాడకం చట్టరీత్యా నేరమని సిఐ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక శ్రీరాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్, ధూమపానం, మద్యం, మత్తు పదార్థాల వాడకంతో పాటు దిశా యాప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏమైనా సమస్యలుంటే 100 నెంబర్‌కు కానీ, 9121101151, 9121101152 నెంబర్లకు కానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ రవి కుమార్ పాల్గొన్నారు.

వలసలు వెళ్లకుండా పనులు కల్పిస్తున్నాం : ఎపిఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామాల్లోని ప్రజలు వలసలు వెళ్లకుండా ఉపాధి జాబ్ కార్డు పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తున్నామని ఎపిఒ మాధవ శంకర్ తెలిపారు. బుధవారం నగరడోన గ్రామ సమీపంలో ఉపాధి హామీ పనులు చేపడుతున్న ప్రాంతానికి వెళ్లి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం త్వరగా వచ్చి కొలతల ప్రకారం పనులు చేసి వెళ్లాలన్నారు. పనులు చేస్తున్న దగ్గర తప్పనిసరిగా తాగునీరు ఉండేలా ఉపాధి మేటీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు చూసుకోవాలని సూచించారు. గ్రామాల్లో రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించాలన్నారు. ఉపాధి వేతనాలు సకాలంలోనే కూలీల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. గ్రామాల్లో వలసలు వెళ్లకుండా పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మన్న పాల్గొన్నారు.

గర్భిణులు పేరు నమోదు చేయించుకోవాలి : సూపర్‌వైజర్

నందవరం : మూడు నెలలు నిండిన ప్రతి గర్భిణీ వైద్యులతో చెక్ చేయించుకొని, సమీప అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవాలని హాలహర్వి సెక్టార్-2 సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. హాలహర్వి గ్రామంలో నెల మొదటి బుధవారం కొత్త గర్భిణుల పేరు నమోదు వేడుకను సెంటర్ 1, 2, 3, 4 కేంద్రాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పేరు నమోదు చేయించుకోవడం ద్వారా గర్భిణులకు మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాలు, కోడిగుడ్లు, పౌష్టికాహారం, బాలింతలకు సంపూర్ణ ఆహారంతో పాటు బాలామృతం అందిస్తామన్నారు. ఎఎన్ఎం శైలజ, ఎంఎస్‌కె.స్వాతి, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీదేవి, వనజ, లలిత, జయంతి, ఆయాలు జ్యోతి, సునీత, పరిమళ, ఆశాలు ధనలక్ష్మి, లలిత, నర్సమ్మ పాల్గొన్నారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

ఆలూరు : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ కోటేశ్వరరావు సూచించారు. బుధవారం ఆలూరు తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, కెజిబివి, మోడల్ స్కూల్స్ ప్రిన్సిపల్స్‌కు పదో తరగతి పరీక్షలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ అవ్వకూడదని, అందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

- ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పిడిఎఫ్ బలపరుస్తున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు అజిత్, వృత్తి సంఘం నాయకులు గోవిందు, కెవిపిఎస్ నాయకులు రాజు కోరారు. బుధవారం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. ఉపాధ్యాయులకు రావాల్సిన ఇంక్రిమెంట్లు, పదోన్నతులు, బదిలీల విషయంలో వివక్ష చూపుతూ, ఉద్యోగులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 13న జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.


ప్రచారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL AT ADONI

I.A.No. 118 OF 2022 IN O.S.No. 04 OF 2011

BETWEEN:
Vitta Kristappa died by legal heirs Mrs Swarnalatha N. S and other.
...PLAINTIFFS/PETITIONERS
AND
M/s. Vijaya Estate traders Represented by its Partner M.Veeranjeneyulu (Died) and others
...DEFENDENTS/RESPONDENTS

NOTICE

To
Mrs T Sridevi D/o. Late T Mohan Raju,
W/o. N Ramesh, aged about 40 years, Hindu, resident of No.1, Safari Building,
Adoni-518301, Kurnool District, A.P. Aadhar Card No. 3456 6473 0905.

WHEREAS the above named Petitioners/Plaintiffs have made an application seeking condonation of delay in bringing the legal heirs of Late T Mohan Raju on record as defendant's No. 37 to 39 in the above suit. As such you are hereby required to appear in this Court in person or by a pleader duly instructed on the 28TH day of March 2023 at 10-30 O' clock to show cause about the said Application, failing which the said Application will be heard and determined exparte.

Advocate for the Plaintiffs/Petitioners
(Alhaj A Mansoor Ahmed)

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: ADONI

S.O.P.No.03/2023

1. P. Nazeer Ahmed
2. R. Beebi ..... Petitioners

Vs.

To whom so ever it may concern ..... Respondent

NOTICE

Whereas the above named petitioner filed the above petition for issue the Succession Certificate in favour of the petitioner in respect of the petition schedule amount which is laying in Employees Provident Fund Organization, Sub Regional Office, Kadapa. If anybody got any objection for Issuance of Succession certificate in favour of petitioners, attend before this Hon'ble court on **13.03.2023** at 10.30 AM in person or through an advocate and answer the said petition, otherwise the matter will be decided exparte.

SCHEDULE

Payment of ROC benefit amount Rs.69,500/- (Rupees Sixty Nine Thousand and Five Hundred only) is laying in Employees Provident Fund Office, Sub Regional Office, Kadapa relating to R/o PPO No.GRCDP24403 of Late P. Allabakash.

(By court Order)

B. Adisheshappa, B.A. LLB.,
Advocate,
H.No.5/745, M.S Nagar
Yemmiganur 518 360
Kurnool Dist Cell No.9885965252

పోతుల నాగరాజును గెలిపించాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - హోళగుంద

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించుకుందామని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. బుధవారం నాయకులు వెంకటేష్, నాగరాజు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాలలో, ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల దగ్గర, సచివాలయాల ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిజాయితీపరుడు, సమస్యలపై పోరాడి ప్రశ్నించే తత్వం కలిగిన పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెద్దకడుబూరు మండలంలోని కల్లుకుంట, ముచ్చిగిరి, నౌలేకల్ గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులు ఈ.తిక్కన్న, నాగిరెడ్డి, రాజేంద్ర, వీరేష్, నరసింహులు ప్రచారం నిర్వహించారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడారు. రాజకీయాల్లో విలువలు కలిగిన పిడిఎఫ్ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. **ఆదోని** పట్టణంలోని ఆర్‌టిసి కాలనీ, కపర్తి నగర్ ప్రాంతాల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నాయకులు వీరేష్ మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ సమస్యలపై చట్టసభల్లో గళం లేవనెత్తేందుకు ఎమ్మెల్సీగా చట్టసభలకు పంపాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు వీరేష్, మోహన్, జమీర్ పాల్గొన్నారు.


హోళగుందలో ప్రచారం నిర్వహిస్తున్న రాధాకృష్ణ


పెద్దకడబూరులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


ఆదోనిలో

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయడం ఏమనగా, నా క్లయింట్ కె.హనుమంతు తండ్రి. కె.నాగన్న, ఇంటి నెం:45/24ఆర్-54-3, శ్రీకృష్ణ కాలనీ, కర్నూలు సిటి. గారు ఎ.మహమ్మద్ హుశేన్ తండ్రి. అత్తారు ఫక్కీర్సాహెబ్, ఇంటి నెం:45/24-ఆర్, అశోక్ నగర్, కర్నూలు అను వారి నుండి క్రింద షెడ్యూల్ దాఖలా ప్లాటును కొనుగోలు చేసి ఉన్నారు. కాని క్రింది షెడ్యూలు దాఖలా తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ కర్నూలు ఆర్.ఓ.లో రిజిష్టర్ కాబడిన డాక్యుమెంట్ నెంబరు: 5662/ 1995 విక్రయ దస్తావేజు రిజిష్టరు అయి ఉండినది. ఈ ఒరిజినల్ డాక్యుమెంట్ మా క్లైయింట్ షెడ్యూలు దాఖలా స్థలము నుండి ఆటోలో బయలుదేరి కర్నూలు మునిసిపల్ కార్పోరేషన్ ఆవరణలో ఉన్న యస్.బి.ఐ.బ్యాంక్ కు పోవు దారిలో వెలతుండగా పడిపోయినది. కావున పై తెల్పిన డాక్యుమెంట్ ఎవరికైనను దొరికి ఉండిన ఈ క్రింది అడ్రస్ వారికి వెంటనే ఇవ్వగలరు లేదా పై తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరి దగ్గరైనను అక్రమముగా ఉన్న యెడల మాకు సమాచారం వెంటనే ఇవ్వవలసిందిగా కోరుతున్నాము. పై తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంట్ దొరికిన వ్యక్తులు ఈ క్రింది అడ్రస్ వారికి ఇవ్వకుండా చట్ట వ్యతిరేకముగా క్రయ విక్రయములు జరిపిన అట్టి వారిపై చట్టపరముగా క్రిమినల్ చర్యలు తీసుకొనబడును. కావున ఎవరికైన పై డాక్యుమెంట్స్ ఒరిజినల్ దొరికినచో మా క్లైయింట్కు గాని క్రింద తెలిపిన అడ్రస్కు గాను 15 రోజులలోగా మాకు ఇవ్వవలసినదిగా తెలియజేయడమైనది. ఈ విషయమై కర్నూలు రెండవ పట్టణ పోలీసు స్టేషన్ నందు తేది: 23-02-2023 న ఫిర్యాదు కూడా ఇవ్వడం జరిగినది.

సంప్రదించవలసిన అడ్రస్ :
S. JAMBANNA, ADVOCATE
SHOP NO: 01 , LENDY BAUGH COMPLEX,
NEAR SUB-REGISTRAR OFFICE,
KURNOOL.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

-పెళ్లి ఇంటా విషాదం

ప్రజాశక్తి - ఆదోని

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలోని శ్రీకృష్ణ దేవాలయం వద్ద బుధవారం ఆదోనిలో చోటు చేసుకుంది. బంధువుల వివరాల మేరకు... పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఈరన్న హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ కంపెనీలో సేల్స్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. చెల్లెలి పెళ్లి కోసం వచ్చి ఆనందంగా గడిపారు. తన కూతురుకు జ్వరంగా ఉందని కృష్ణ గుడి ఎదురుగా ఉన్న మెడికల్ షాపులో మందులు తీసుకొని బైక్‌పై వెళ్తుండగా ట్రాక్టర్ ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం దగ్గరలోని ఓ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా పెద్దమ్మ దేవర ఉత్సవాలు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని అలారుదిన్నె గ్రామంలో బుధవారం పెద్దమ్మ దేవర ఉత్సవాలను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా బంధుమిత్రుల రాకతో పండగ వాతావరణం నెలకొంది. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి మహిళలు తలపై బోనాలను ఉంచుకొని పెద్దమ్మ దేవాలయంలో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం తెల్లవారు జామున గ్రామంలో రెండు సామాజిక వర్గాల మధ్య బోనాల ఊరేగింపులో ఘర్షణ చోటు చేసుకుంది. పత్తికొండ సిఐ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్ఐ భూపాలుడు పోలీస్ సిబ్బందితో రెండు వర్గాలను అదుపులోకి తీసుకోవడంతో సమస్య సద్దుమణిగింది. వివిధ గ్రామాల నుంచి బంధుమిత్రులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.


బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

రూ.60 లక్షలతో 'పల్లె దొడ్డి' అభివృద్ధి

- సర్పంచి రంగస్వామి

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని పల్లెదొడ్డి గ్రామ పంచాయతీని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ఎంపిపి లక్ష్మీదేవి సహకారంతో రూ.60 లక్షల ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పథంలో నడిపించినట్లు సర్పంచి రంగస్వామి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పల్లెదొడ్డి గ్రామంలో వైఎస్ఆర్ విగ్రహం నుంచి అజయ్ ఇంటి వరకు రూ.5 లక్షలతో మండల పరిషత్ అభివృద్ధి నిధుల కింద సిసి రోడ్డు వేసినట్లు తెలిపారు. అజయ్ ఇంటి నుంచి నాగవేణి ఇంటి వరకు రూ.7 లక్షలతో ఉపాధి కింద సిసి రోడ్డు, బడేసాబ్ ఇంటి నుంచి మంగలి వెంకటరాముడు ఇంటి వరకు రూ.10 లక్షలతో ఎంపిపి నిధులతో సిసి రోడ్డు వేసినట్లు చెప్పారు. గ్రామ ప్రధాన రహదారి వెంట రూ.5 లక్షల ఎంపిపి నిధులతో సిసి రోడ్డు వేసినట్లు తెలిపారు. లింగన్న తాగునీటి బావి నుంచి బడే సాబ్ ఇంటి వరకు రూ.4 లక్షల ఎంపిపి నిధులతో పైపులైన్ నిర్మాణం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గ్రామంలో రూ.4 లక్షలతో గ్రావెల్ మట్టి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. పల్లెదొడ్డి మజరా గ్రామం గద్దెరాళ్లలో రూ.5 లక్షలతో జల జీవన మిషన్ కింద ఇంటింటికి కుళాయి నిర్మాణ పనులు, మారెమ్మ గుడి దగ్గర రూ.7 లక్షల ఉపాధి నిధులతో, ఎస్సీ కాలనీలో రూ.2 లక్షల ఎంపిపి నిధులతో సిసి రోడ్డు, గ్రామ ప్రధాన రహదారి వెంట రూ.4 లక్షల పంచాయతీ నిధులతో డ్రెయినేజీ కాలువ నిర్మాణం చేపట్టామని తెలిపారు. రూ.7 లక్షల ఎంపిపి నిధులతో గ్రామ ప్రధాన రహదారి నుంచి చర్చి వరకు సిసి రోడ్డు పనులు చేపట్టామన్నారు. రూ.40 లక్షలతో సచివాలయ నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. రూ.40 లక్షలతో రైతు భరోసా కేంద్రం, గ్రామ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు.


సర్పంచి రంగస్వామి


పల్లెదొడ్డిలో వేసిన సిసి రోడ్డు

సిసి రోడ్లతో అభివృద్ధి : వీరన్న



పల్లె దొడ్డి గ్రామంలో సిసి రోడ్ల పనులు చేపట్టడంతో గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తోంది. గత అనేక ఏళ్లుగా మా వీధిలో సిసి రోడ్లు లేక తీవ్ర అవస్థలు పడుతున్నాం. ప్రస్తుత సర్పంచి సిసి రోడ్డు పనులు చేయించడంతో కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు తీరాయి.

సైన్స్ నమూనాలను తయారు చేసిన విద్యార్థులు


ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని శ్రీచైతన్య-1 పాఠశాలలో విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం నమూనాలను తయారు చేశారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించేందుకు ముఖ్య అతిథులుగా డాక్టర్ సూరిదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సివి.రామన్ జయంతి వేడుక రోజు జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం గర్వకారణమన్నారు. ప్రతి వ్యక్తికీ నిత్య జీవితంలో సైన్స్ కూడా ప్రధానమైందని వ్యాఖ్యానించారు. నేటి విద్యార్థులు భావితరాలకు ఉపయోగపడే విధంగా విజ్ఞాన శాస్త్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సూచించారు. సైన్స్ విధివిధానాలు, పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఎజిఎం సురేష్, ఆర్ఐ రంగారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ గౌసియా ఖానమ్, అకాడమిక్ డీన్ వీరారెడ్డి, ప్రైమరీ ఇన్‌ఛార్జి లలిత పాల్గొన్నారు.


సైన్స్ నమూనాలను చూపుతున్న విద్యార్థులు

వగరూరులో ఘనంగా మారెమ్మ దేవర

మంత్రాలయం : మండలంలోని వగరూరు గ్రామంలో గ్రామస్తులు మారెమ్మ అమ్మవారి దేవరను ఘనంగా నిర్వహించారు. మారెమ్మ అమ్మవారి దేవర సందర్భంగా బుధవారం ఉదయం నుంచే ఆలయంతో పాటు వీధులను విద్యుద్దీపాలతో అలంకరించారు. గ్రామస్తులు కొత్త బట్టలు ధరించి పిండి వంటలతో నైవేద్యం సమర్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణు గోపాల్ రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. వైసిపి మండల ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, వీరారెడ్డి, సర్పంచి లింగారెడ్డి, మాజీ సర్పంచి రామిరెడ్డి పాల్గొన్నారు.



టిడిపి అధికారంలోకి రావడం ఖాయం..!

- కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా టిడిపి అధికారం చేపట్టడం ఖాయమని కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన ఓ వివాహ వేడుకకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పర్యటనలకు, నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఆదరణను చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలనకు 'గన్నవరం' ఘటన అద్దం పడుతోందని మండిపడ్డారు. తాము ఎందరో ముఖ్యమంత్రులను చూశామని, ఇలాంటి రాక్షసత్వం కలిగిన ముఖ్యమంత్రిని చూడలేదని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మద్యాన్ని నిషేధం చేస్తానని హామీ ఇచ్చి, నమ్మించి మద్యం ఆదాయాన్ని 15 ఏళ్ల పాటు బ్యాంకులకు తాకట్టు పెట్టి, రూ.25 వేల కోట్లు అప్పులు తెచ్చి మద్యం ధరలను పెంచి పేదల సంపాదనను జలగల్లాగా తాగేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం పక్కా గృహ నిర్మాణాల బకాయిలను వన్ టైం సెటిల్‌మెంట్ పేరుతో పేదల నుంచి వసూళ్లు చేసి రూ.4500 కోట్లు దోపిడీ చేశారని తెలిపారు. బస్సు చార్జీలు రెండు సార్లు, విద్యుత్ చార్జీలు ఏడుసార్లు పెంచి ప్రజల నడ్డి విరిచిన ఘనత జగన్‌దేనన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో జగన్‌కు అధికారం కట్ట పెట్టినందుకు ప్రజలు పశ్చాతాప పడుతున్నారని తెలిపారు. వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారం చేపట్టిన వెంటనే జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులైన వేదవతి, గుండ్రేవుల, ఆర్‌డిఎస్ కుడి కాలువ నిర్మాణం, ఎల్ఎల్‌సి అండర్ గ్రౌండ్ పైపులైన్ పనులను పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామని తెలిపారు. టిడిపి ఆదోని మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, గోనెగండ్ల మాజీ ఎంపిపి కెవి.కృష్ణారెడ్డి, కదిరికోట ఆదెన్న, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి. అల్తాఫ్, బూదూరు రాఘవేంద్ర రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి గోనెగండ్ల ప్రభాకర్ నాయుడు, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు, గోనెగండ్ల మాజీ సర్పంచి బోయ రంగముని, బాబు నాయుడు, కె.తిమ్మాపురం కురుమన్న, పార్లపల్లి పాపారాయుడు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి కోట్ల



యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - సిరివెళ్ల

యుటిఎఫ్ శిరివెళ్ళ మండల నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు వెంకట రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పివి.ప్రసాద్ మాట్లాడారు. అనంతరం మండల నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడుగా గోపాల్, గౌరవ సలహాదారునిగా శివశంకరుడు, అధ్యక్షుడుగా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా షమీమ్ బాను, శ్రీనివాస రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ కాశిం, ఆర్థిక కార్యదర్శిగా వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్స్‌గా తాతయ్య, ప్రమొదిని, సుధా కుమారి, సుధాకర్ రెడ్డి, సర్దార్, మస్తాన్ వలీ, వెంకట రమణ, విజయ కుమారి, మండల కార్యదర్శిగా సునీత, మొహమ్మద్ షరీఫ్, సుబ్బా రెడ్డి, అనురాధ, మద్దిలేటి, రామకృష్ణా రెడ్డి, ఏసు దాసు, రమాదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులు జాకీర్, జిల్లా కార్యదర్శులు రామ్మోహన్, బాలస్వామి, రామ కృష్ణుడు, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరును గెలిపించండి

ప్రజాశక్తి - సిరివెళ్ల

బిజెపి తరపున పోటీ చేస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి కోరారు. బుధవారం ఆళ్లగడ్డ మండలంలోని పేరాయి పల్లె, గోపులాపురం, బత్తులూరు, సిరివెళ్ల మండలంలోని గుంపరమందిన్నే గ్రామాల్లో ఆయన గ్రాడ్యుయేట్ ఓటర్స్‌ని కలిసి, త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాన్ని అధికారులు పరిశీలన

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని కన్యకాపరమేశ్వరి ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సిరివెళ్ల సిఐ, చంద్రబాబు నాయుడు, ఎస్సై నిరంజన్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ మహబూబ్ భాష బుధవారం పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ ఈ నెల 13దీన ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గ్రాడ్యుయేటు, ఉపాధ్యాయులు, సంబంధించి 2 బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్‌కు సంబంధించి 789 ఓటర్లు, ఉపాధ్యాయులకు సంబంధించి 39 ఓటర్లు ఉన్నారన్నారు. వీఆర్వోలు వెంకటరమణ, యువకాంతు, హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు



గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

అందరూ కలిసి మెలిసి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని యాగంటి పల్లె గ్రామంలోని హరిజనవాడలో టిటిడి శ్రీవాణీ ట్రస్ట్ రూ.10 లక్షల ఆర్థిక సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం వైభవంగా జరిగింది. ఈ మహెూత్సవంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు వారికి గ్రామ సర్పంచ్ బండి వరలక్ష్మి, నాయకులు బండి బ్రహ్మానందరెడ్డిల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ అధ్యక్షులు లాయర్ మాధవ రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ దొనపాటి యాగంటి రెడ్డి, సర్పంచ్ బండి వరలక్ష్మి, వ్యాపారవేత్త సిహెచ్ నాగిరెడ్డి, ఎంపీటీసీ మారం లక్ష్మీదేవి, వైసిపి నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, శివప్రసాద్ రెడ్డి, కళాధర్ రెడ్డి, యామ పుల్లారెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, శివరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, యామ సుధాకర్ రెడ్డి, బోయ వెంకట రాముడు, మారం ఈశ్వరయ్య, బుచ్చి వెంకటయ్య, నారాయణదాసు, సమర సతసేవ ఫౌండేషన్ రాయలసీమ ధర్మ ప్రచార ఈశ్వర రెడ్డి, జిల్లా దేవాలయ కమిటీ మెంబర్ నాగ మల్లారెడ్డి, జిల్లా సహ కన్వీనర్ నాగ మోహన్ రెడ్డి, జిల్లా ధర్మ ప్రచారక్ శ్రీనివాసులు, సబ్ డివిజన్ ధర్మ ప్రచార బాల ఈశ్వర్ రెడ్డి, బనగానపల్లె కన్వీనర్ శంకరయ్య, యాగంటి పల్లె గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ఏప్రిల్ 15 వరకు సాగునీరు : ఎస్ఇ

ప్రజాశక్తి - రుద్రవరం

తెలుగు గంగ ప్రధాన కాలువ ద్వారా ఏప్రిల్ 15 వరకు సాగునీరు ఇస్తామని తెలుగంగ ఎస్ఇ వెంకటరమణయ్య తెలిపారు. బుధవారం రుద్రవరం సమీపంలోని తెలుగంగ ప్రధాన కాలువ 18, 19, 20, 21 బ్లాకులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగంగ ప్రధాన కాలువ ద్వారా వారబంది విధానంలో నీరు విడుదల చేస్తున్నామని, వెలుగోడు రిజర్వాయర్ నుంచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామన్నారు. కాలువలో 500 క్యూసెక్కుల నీరు పారుతోందన్నారు. శంకర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, జేఈఈలు రామసేసు రవీంద్రనాథ్, స్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలుగు గంగ ఎస్ఇ వెంకటరమణయ్య

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సన్నద్ధంకండి

- ఓటర్ స్లిప్పుల పంపిణీ సకాలంలో పూర్తి చేయండి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాలి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ నెల 13న పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. బుధవారం విజయవాడ ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. టెండర్ ద్వారా ఫైనలైజ్ చేసి పోలింగ్ సామగ్రిని సమకూర్చు కోవాలన్నారు. జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లు 54,929 మంది, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 4,426 మందికి సంబంధించిన ఓటర్ స్లిప్పుల ముద్రణ, పంపిణీ ప్రారంభమైందని, ఈ నెల 8వ తేదీలోగా పూర్తి చేస్తామని వివరించారు. జిల్లా ఎస్పి కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ గుర్తించిన 9 పోలింగ్ స్టేషన్లలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కార్డుకు ఆధార్ లింకు చేసుకోండి : ఎంపిడిఓ

ప్రజాశక్తి - రుద్రవరం

ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు జాబు కార్డుకు ఆధార్ లింకు చేసుకోవాలని ఎంపిడిఓ మధుసూదన్ రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో పని దినాలు గణనీయంగా పెంచడమే కాకుండా వంద రోజులకు దగ్గరగా వచ్చిన కుటుంబాలకు పని కల్పించి వంద రోజుల కుటుంబాలు పెంచాలన్నారు. వచ్చే సంవత్సరం పనులు గుర్తించాలన్నారు. జాబ్ కార్డులు ఉండి ఆధార్ కార్డులో లింకు కాని వారి వివరాలు సేకరించి రెండు రోజుల లోపల క్లియర్ చేయాలన్నారు. ఈవోపీఆర్డి భాగ్యలక్ష్మి, ఉపాధి ఏపీవో ప్రతాప్, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వడదెబ్బపై అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలోని మంగంపేట గ్రామ సచివాలయంలో ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ టి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బాలింతలకు గర్భవతులకు వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బయటికి వెళ్లిన వారు ఉదయం 11 గంటలకు అంతా ఇండ్లకు చేరుకోవాలని, ఎండలకు ఎక్కువగా బయట తిరగకూడదని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి మాధురి, ఆరోగ్య కార్యకర్త హేమలత, ఆశా కార్యకర్తలు, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

బీటి రోడ్డు వేస్తున్న దృశ్యం



బిటి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని చనుగొండ్ల నుండి సుంకేసుల మీదుగా ఆకుమల్ల వరకు బిటి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని పంచాయతీరాజ్ ఏఈ మహబూబ్ బాషా బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎంసీ నిధుల ద్వారా రూ. 1 కోటి 78 లక్షలతో ఏడు కిలోమీటర్ల మేర బిటి రోడ్డును నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ప్రజలకు చనుగొండ్ల-ఆకుమల్ల రోడ్డు నిర్మాణం చేపట్టడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని ఎర్రగుడి, బెలుం గ్రామాలలో బుధవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఉచితంగా వేసినట్లు పశు వైద్య అధికారిని డాక్టర్ పద్మావతి తెలిపారు. మండలంలోని పశువుల యజమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

సచివాలయ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని తహశీల్దార్ ధోని ఆల్‌ఫ్రెడ్, ఎంపిడిఓ సుబ్బరాజు తెలిపారు. బుధవారం కొలిమిగుండ్ల సచివాలయం-1, 2లలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడివోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధుల పట్ల అందరూ అంకిత భావంతో పనిచేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు సుబ్బరాయుడు, హరికృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపికి అత్తార్ జాహిద్ హుస్సేన్ రాజీనామా

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణానికి చెందిన టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జాహిద్ హుస్సేన్ పార్టీకి రాజీనామా చేశారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి పార్టీలో చేరినప్పటి నుండి ఉంటూ అంకితభావంతో పని చేశానని, పార్టీలో అవమానాలు, అపనమ్మకం ఎక్కువైపోయిందని, అందుకే టిడిపికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అనుచరులు, మిత్రులతో చర్చించి త్వరలో వైసిపిలో చేరనున్నట్లు పేర్కొన్నారు.



ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సైన్స్ అధ్యాపకులు జాతీయ సైన్స్ దినోత్సవం గురించి విద్యార్థులకు వివరించారు సైన్స్ అధ్యాపకులు విద్యార్థులు మిడ్తూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందికొట్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్ నందు సైన్స్ దినోత్సవం గురించి విద్యార్థులకు,డిగ్రీ కాలేజీలో వి రామన్ గురించి ఆయన గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి, కాజా బాష, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ ఆగదు : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - నందికొట్కూరు

ఎస్‌సి వర్గీకరణ ఆగదని ఎంఆర్‌పిఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం నాడు మాదిగల ఆత్మగౌరవ పోరాటంలో వర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన మాదిగ అమరుల ఆశయ సాధన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ప్రేమ రాజు మాట్లాడుతూ త్వరలోనే వర్గీకరణ సాధించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 15వ తేదీన జరిగే తెలుగు రాష్ట్రాల రాజధానులను ముట్టడిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద స్వాములు, రాజేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు పట్ల అప్రమత్తంగా ఉండాలి

చాగలమర్రి : పశువులకు గాలికుంటు వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వరప్రసాద్ కోరారు. మండలంలోని చాగలమర్రి,చిన్నవంగలిలో గ్రామాలలో జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చాగలమర్రిలో సహాయ సంచాలకులు వరప్రసాద్,చిన్నవంగలిలో పశువైద్యాధికారి దీపా కుమారి లు బుధవారం ప్రారంభించారు.చాగలమర్రిలో వంద పశువులకు,చిన్నవంగలిలో 150 పశువులకు టీకాలు వేసే రైతులకు అవగాహన కల్పించారు.అలాగే పాడి రైతులకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమం లో సిబ్బంది కోటయ్య,రవి,సుధా,గోపాల మిత్రలు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితేనే మంచి భవిష్యత్తు

ప్రజాశక్తి-డోన్

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని డోన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకటసుబ్బారెడ్డిలు అన్నారు. బుధవారం డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఎస్.సి,బి.సి.బాలుర వసతి గృహం నందు చదువుతున్న విద్యార్థులకు వసతి గృహ సంరక్షకులు మధు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేట ప్రధానోపాధ్యాయురాలు పద్మావతమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం. వెంకటసుబ్బారెడ్డిలు మాట్లాడారు. ఇష్టపడి చదివితే విద్య సొంతం అవుతుందన్నారు. అనంతరం పాతపేట ప్రధానో పాధ్యాయురాలు పద్మావతమ్మ, సీనియర్ ఉపాధ్యాయులు ఎం.వెంకట సుబ్బారెడ్డిలను వసతి గృహ సంరక్షకులు మధు శాలువా కప్పి పూలమా లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు పద్మనాభ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

5న కొణిదేలలో రథోత్సవం

ప్రజాశక్తి - నందికొట్కూరు

మండలంలోని కొణిదేల గ్రామంలో శ్రీ మత్కొణిదేల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి రథోత్సవం ఈనెల 5న నిర్వహిస్తున్నామని గ్రామ సర్పంచ్ కొంగర నవీన్, కార్యనిర్వహణాధికారి యం. కార్తీక్, ఆలయ ధర్మకర్త కిరణ్ కుమార్, కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 2 నుంచి 7 వరకు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. తిరుణాల సందర్భంగా గుండు పందెం, పొట్టేళ్ల పందెం,పాల పండ్ల ఎద్దుల బండ పందెం, పెద్ద బండ ఎద్దుల పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుణాలకు వచ్చే భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బండలాగుడు పోటీలలో పాల్గొను ఎద్దుల యజమానులు 9492570227, 8790002654, 9849853602, ఈ ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఉప సర్పంచి భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు విజయ లక్ష్మి, నాగలక్ష్మమ్మ, కురువ వేణుగోపాల్, చిన్న పుల్లయ్య, రామేశ్వరమ్మ, కళావతమ్మ, గ్రామస్తులు పెద్ద బాలన్న, రంగస్వామి, కొణిదేల బెస్త రాజు, గోపాల్ ,రాజేశ్వరరావు,కొంగర మూర్తి, మల్లెపోగు చిట్టెన్న,రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

నత్తనడకన అమృత్ స్కీం పనులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల పట్టణంలో అమృత్ స్కీం ద్వారా ప్రతి ఏరియాకు పైప్‌లైన్ ఇచ్చి నీటిని వదులుతామని మునిసిపల్ అధికారులు చెప్తున్నా ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. అమృత్ స్కీం పనులు నత్తనడకన నడుస్తున్నాయి. నంద్యాలలో ఇప్పటికే నూనెపల్లి, బొగ్గులైన్, కొలిమిపేట, సాయిబాబా నగర్, దేవనగర్-1, 2, విసి కాలనీ, సాదిక్ నగర్, విద్యానగర్, బొమ్మలసత్రం తదితర ప్రాంతాలోల నీటి సమస్య తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగు నీటికోసం ప్రజలు రాత్రంతా జాగరణ చేయాల్సి వస్తోంది. రాత్రి 11 గంటలకు నీళ్లు వదులుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అమృత్ పథకం-2 ద్వారా నీటి సరఫరా కోసం సమ్మర్ స్టోరేజ్ టాంక్ వద్ద మోటర్ వాటర్ కనెక్షన్ పనులు, పైప్ లైన్లు కనెక్షన్ పనులు కొత్త 30 ఎంఎల్‌టి ఫిల్టేషన్ ట్యాంక్ వరకు, హారిజాంటల్ డ్రిల్లింగ్ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి అయితే ఈ వేసవిలో నీటి సమస్య లేకుండా ప్రజల దాహార్తిని తీర్చవచ్చన్నది అధికారులు అభిప్రాయం. మొన్నటి వరకు అమృత్ స్కీంకు నిధుల కొరత పట్టి పీడించింది. ఆ తర్వాత నిధులు వచ్చినప్పటికీ పనుల్లో వేగం పుంజుకోకపోవడంతో పంపు హౌస్ వద్ద నుండి జరుగుతున్న కనెక్టివిటి పైప్ లైన్ పనులు స్తబ్దుగా నడుస్తున్నాయి. ఇలాగే పనులు జరిగితే ఇంకో రెండు నెలలైనా ఈ వార్డులకు నీటి సరఫరా సక్రమంగా అయ్యే పరిస్థితి ఉండదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. తూతూ మాత్రంగా కాకుండా చిత్తశుద్ధితో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా వార్డుల ప్రజలు అంటున్నారు. ఇప్పుడే ఇంతగా నీటి కొరత ఉంటే రాబోయే రెండు నెలల్లో ఇంకా ఎంత పెద్ద సమస్య ఉంటుందోనిన ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఈ ఏడాది జనవరి 31న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణంలో నీటి సమస్య పరిష్కరించాలని తెలుగుదేశం సభ్యులు లేవనెత్తారు. అధికార పక్షానికి సంబంధించిన కౌన్సిలర్లు ఫిబ్రవరి చివరి నాటికి నూనెపల్లె, బొమ్మల సత్రం, మూలసాగరం, శ్రమదానం బ్రిడ్జి వంటి ఏరియాలో ఎలాంటి నీటి సమస్య లేకుండా చేస్తామని చెప్పారు. అయితే అందుకు అనుగుణంగా పనులు జరగకపోవడంతో మళ్లీ నీటి సమస్య మొదటికి వచ్చింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అమృత్ స్కీం పనులు వేగవంతం చేసి పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని నంద్యాల ప్రజలు కోరుతున్నారు.



రెగ్యులర్‌గా నీటి సరఫరా చేస్తాం : కమిషనర్

నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో రోజు మార్చి రోజు నీటిని వదిలేందుకు తప్పక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ సి. రవిచంద్ర రెడ్డి తెలిపారు. బుధవారం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద జరుగుతున్న పంపింగ్ పనులను మున్సిపల్ ఇంజనీరు రమణమూర్తి, డి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ సాయిబాబా నగర్, దేవనగర్, టీచర్స్ కాలనీ, శ్రమదానం బ్రిడ్జి, విశ్వనగర్లోని టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాలకు నీటి కొరత ఉన్నందున వాటిని పరిష్కరించేందుకు కనెక్టివిటీ పైప్ లైన్ ఏర్పాటు చేస్తున్నామని, ఈ పనులు పూర్తయితే రోజు మరిచి రోజు ఈ ఏడువార్డులకు నీరు ఇస్తామన్నారు. వెలుగోడు రిజర్వాయర్ నుండి సమృద్ధిగా నంద్యాల పట్టణానికి నీటి కొరత తీర్చేందుకు ప్రత్యేక పైప్లైన్ ద్వారా నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన పనుల్లో సాంకేతిక సమస్యలు ఉన్నాయని, వాటిని అధిగమించి త్వరలోనే నంద్యాల పట్టణానికి సమృద్ధిగా నీటిని అందించేదుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



చెత్త కుండీలను తొలగించాలి

ప్రజాశక్తి-మద్దికెర

మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న కెవిఆర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల , బాలల బిసి హాస్టల్ ముందు గల చెత్త కుండీలను తొలగించాలని పంచాయతీ సెక్రెటరీకి ఎస్‌ఎఫ్ఐ నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఎస్‌ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ చెత్తకుండీ లలో మిగిలిన అన్నం, రకరకాల చెత్త వేయడం ద్వారా చాలా దుర్వాసన వస్తుందన్నారు. ఈ దుర్వాసన ద్వారా క్లాసులో విద్యార్థులు కూర్చోని చదువుకోడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని, అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కడవల రవికుమార్, ఎస్‌ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వంశీ, మండల ఉపాధ్యక్షులు హరి, ఆకాష్‌లు, సిఐటియు మండల కార్యదర్శి రాముడు, గవ్వల పకీరప్ప పాల్గొన్నారు.

స్కూల్ గ్రాంట్ కింద రూ1.27 కోట్లు విడుదల

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో1434 పాఠశాలలకు స్కూల్ గ్రాండ్ కింద రూ1.27 కోట్ల నిధులు విడుదల అయినట్లు సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.వేణుగోపాల్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్కూల్ గ్రాంట్ కింద 20 శాతం నిధులను విడుదల అయినట్లు పేర్కొన్నారు. నేరుగా పాఠశాలల పిఎఫ్ఎంఎస్ అకౌంట్‌కు జమ చేశామన్నారు.

ప్రకతి వ్యవసాయ సాగు పెంచాలి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

జిల్లాల్లో ప్రకతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేయాలని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు జిల్లా మేనేజర్ చంద్రశేఖర్, కన్సల్టెంట్ లక్ష్మయ్య సిబ్బందికి సూచించారు. బుధవారం కర్నూలు మద్దూర్ నగర్ ప్రకృతి వ్యవసాయ సమావేశపు హాల్లో వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తే వ్యవసాయానికి అయ్యే ఖర్చు తగ్గి, ఆదాయం పెరుగుతుందన్నారు. వాతావరణంలో మార్పులు వస్తాయని తెలిపారు. ప్రస్తుతం మనం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గ్రామ పంచాయితీల్లో రైతులందరితో ప్రకతి వ్యవసాయం చేయించాలని తెలిపారు. గ్రామాలలో రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి తెలిపేందుకు ర్యాలీగా తిరిగి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సందీప్ కుమార్, రీసర్చ్ కోఆర్డినేటర్ లీలావతి, ఎన్‌ఎఫ్ఎస్ఎ శ్వేత, మేరీ, డిపిఎంయు సిబ్బంది అనిల్, నరేంద్ర, శ్రీనివాస మూర్తి, జగన్నాథం, చేతన, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



పేద టైలర్లకు కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

టైలర్స్ డే సందర్భంగా పేద టైలర్లకు 10 కుట్టు మిషన్లను బాల సాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ పేదల దాత టి. రామారావు పంపిణీ చేశారు. మంగళవారం రాత్రి కర్నూలు నగరంలోని పెద్ద మార్కెట్ వద్ద గల ఉర్దూ గర్‌ఫంక్షన్ హాలులో టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. కర్నూలు జిల్లా టైలర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఖలీల్ భాషా అధ్యక్షతన ఈ కార్యక్రమానికి అతిధులుగా వైసిపి రాష్ట్ర నాయకులు అబ్దుల్ జబ్బర్ ఫారూఖ్ , జిల్లా టైలర్ అసోసియేషన్ నాయకులు విలియమ్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఖలీల్ భాష మాట్లాడుతూ టి.రామారావు పేదల దాత భగవాన్ శ్రీ బాల సాయిబాబా సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మంచి మనసుతో పేద టైలర్లకు 10 కుట్టు మిషన్లు ఇచ్చారన్నారు. వారికి జిల్లా టైలర్ అసోసియేషన్ తరపున శుభాభివందనాలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఖలీల్ బాషా మాట్లాడుతూ చేదోడు పథకం కింద షాపు ఉన్న టైలర్లకు రూ. పదివేలు ఇస్తున్నామన్నారు. షాపుల్లో పనిచేస్తున్న టైలర్లకు మహిళా టైలర్లకు చేదోలు కింద రూ.పదివేల ఇవ్వాలని కోరారు. 50 సంవత్సరాలు దాటిన పేద టైలర్లకు పింఛన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కర్నూలు జిల్లా టైలర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నేషనల్ బాష, ఉపాధ్యక్షుడు బి. వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శి సైఫుల్లా, కర్నూల్ నగర వైసిపి నగర కార్యదర్శి అక్బర్, జిల్లా కోశాధికారి ఎండి ఖాసీం, జిల్లా ప్రచార కార్యదర్శి పత్తికొండ ఇస్మాయిల్, జిల్లా ఉపాధ్యక్షులు టి.ఎల్లయ్య, బేతంచెర్ల మండల అధ్యక్షుడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోడుమూరు మండల అధ్యక్షుడు మహబూబ్ బాషా, జిల్లా ఉపాధ్యక్షుడు ఆదోని టైలర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి షబ్బీర్, ఆదోని మండల టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి బాలరాజు, సొసైటీ ప్రెసిడెంట్ కల్లూరు కార్యదర్శి హుసన్, వెలుగోడు మండల అధ్యక్షుడు కార్యదర్శి ఖాజా హుస్సేన్, శివపురం, వెల్దుర్తి మండల అధ్యక్షుడు రసూల్, సహాయ కార్యదర్శి ఫక్రుద్దీన్, పత్తికొండ కార్యదర్శిరంగా, ఒసిఎం టైలర్ కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, లారెన్స్ టైలర్ కార్యదర్శి మన్సూర్, కార్య దర్సులు రత్నం, సత్యం, మై టాక్స్ హుస్సేన్, మదిలేటి, గుడ్ విల్ టైలర్స్ దేవనకొండ రాము పాల్గొన్నారు.

మద్దతు ధరకు పప్పుశనగ కొనుగోలు

ప్రజాశక్తి- మద్దికెర

మండల కేంద్రంలో రబీ 2022-23 సంవత్సరానికి పండించిన పప్పు శనగలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని గురువారం వ్యవసాయ అధికారి హేమలత తెలిపారు. రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకొని, మార్క్ఫెడ్ వారి ద్వారా కనీస మద్దతు ధర క్వింటాళుకు రూ.5335 పొందవచ్చని తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు 650 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పప్పు శనగను మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నామని బుధవారం వ్యవసాయ అధికారి హేమలత తెలిపారు. రైతులు తమ సమీప రైతు భరోసా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకొని, మార్క్ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర రూ. 5335 పొందవచ్చని తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు 650 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



జిల్లాలో 80.02 శాతం పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద బుధవారం జిల్లా వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ దాదాపుగా 80.02 శాతంగా నమోదు అయింది. జిల్లాలో మొత్తం పెన్షన్లు 2,39,282 ఉండగా1,91,476 లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు.





ఎగువలో శేష వాహనంపై దర్శనమిచ్చిన జ్వాల నరసింహ స్వామి

మళ్లీ 'బండ' బాదుడు

- మరో సారి రూ.50 పెంపు
- రూ.1158కి చేరిన గృహ వినియోగ సిలిండర్ ధర
- సామాన్యులపై పెనుభారం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

సామాన్యులపై మరో సారి బండ బాదుడు పడింది. గ్యాస్ సిలిండర్‌పై కేంద్ర ప్రభుత్వం మరో సారి రూ.50 పెంచడంతో గృహ వినియోగ సిలిండర్ ధర రూ.1158కి చేరింది. దీంతో సామాన్యులపై భారం పెరుగుతూనే ఉంది...

వంట గ్యాస్ ధర అంతకంతకూ మండుతూనే పోతోంది. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పేరుతో గ్యాస్ సిలిండర్ ధర పెంచుతూ పోతుండటంతో సామాన్యులపై భారం పడుతూనే ఉంది. గ్యాస్ ధర మరో సారి రూ.50 పెంచడంతో మొన్నటి దాకా రూ.1108గా ఉన్న గృహ వినియోగానికి వాడే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర ఏకంగా రూ.1158కి చేరింది. సామాన్యులపై గ్యాస్ భారం పెరిగింది. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కిలోల వంట గ్యాస్ ధర రెండేళ్లలోనే ఏకంగా రూ.266 మేర పెరిగింది. సిలిండర్ ధర 2021 జనవరిలో రూ.748.5 ఉండగా రూ.75.50 పెంచారు. దాంతో రూ.824కు చేరింది. మార్చిలో మళ్లీ రూ.50 పెంచడంతో రూ.874కు పెరిగింది. ఏప్రిల్‌లో రూ.10 తగ్గి



రూ.864కు చేరింది. జులైలో మళ్లీ రూ.25.5 పెరగడంతో రూ.889.5కు, ఆగష్టులో రూ.25 పెరగడంతో 914.5కు, తరువాత సెప్టెంబర్‌లో రూ.25, అక్టోబర్‌లో రూ.15 పెంచడంతో రూ.954.5కు చేరింది. ప్రస్తుత రూ.50 పెంపుతో రూ.1158కి చేరింది. ధరలను అదుపులో పెట్టాల్సిన ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటంతో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరో వైపు వంట గ్యాస్ సబ్సిడీని కూడా గాలికి వదిలేశారు. సాధారణంగా వంట గ్యాస్ ధర పెరిగే కొద్దీ సబ్సిడీ మొత్తం కూడా పెరగాల్సి ఉంది. ఆ సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం, చమురు కంపెనీలు వినియోగదారుడికి చెల్లించాలి. కరోనా సమయం నుంచి వంట గ్యాస్ సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం వినియోగదారుడి బ్యాంకు ఖాతాలో జమచేయడం లేదు. చమురు కంపెనీలు సబ్సిడీ రూపంలో రూ.41 మాత్రమే చెల్లిస్తోంది.

జిల్లాపై రూ.3.5 కోట్ల అదనపు భారం

సాధారణంగా సరాసరిన 40 రోజులకు ఒక గ్యాస్ సిలిండర్‌ను వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో దాదాపు 7 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో 44వేల దీపం కనెక్షన్లు కూడా ఉన్నాయి. తాజాగా సిలిండర్‌పై మరో సారి రూ.50 పెంచడంతో జిల్లాలోని గ్యాస్ వినియోగదారులపై రూ.3.5 కోట్ల అదనపు ఆర్థిక భారం పడనుంది. జిల్లాలోని గ్యాస్ వినియోగదారులందరూ కలిసి ఇప్పటి వరకూ సరాసరిన రూ.72.81 కోట్లు గ్యాస్ కోసం ఖర్చు చేస్తుండగా ధర పెంపుతో ఆ ఖర్చు రూ. కు పెరిగింది.

బుకింగ్ రోజు ఓ రేటు..డెలివరీ రోజు ఇంకో రేటు

గ్యాస్ ధర బుకింగ్ రోజు ఓ రేటు ఉండగా ఇంటికి సిలిండర్ డెలివరీ ఇచ్చే రోజుకు ఇంకో రేటుకు మారిపోయింది. గ్యాస్ ధరల పెంపు బుధవారం తెల్లవారుజాము నుంచి అమల్లోకి రావడంతో మంగళవారం ఉదయం బుకింగ్ చేసిన సమయంలో పాత ధర రూ.1108 చూపించింది. బిల్ తీసి బుధవారం ఉదయం సిలిండర్ ఇచ్చే సమయానికి కొత్త ధర రూ.1158గా బిల్‌లో వచ్చింది.

శేష వాహనంపై అహోబిలేసుడు

- దిగువలో గరుడ విమానంలో ప్రహ్లాద వరదుడు,శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహోబిలం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎగువలో 5వ రోజు బుధవారం శేష వాహనంపై జ్వాలా నరసింహ స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేసిన అనంతరం శేష వాహనంపై మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం జ్వాల నరసింహ స్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు వేదమంత్రాల నడుమ అభిషేకం నిర్వహించారు. రాత్రి జ్వాల నరసింహస్వామి విశేష అలంకరణలో చంద్రప్రభ వాహనంపై కొలువుతీరి భక్తులకు దర్శనమిచ్చారు.

దిగువ అహోబిలంలో : దిగువ అహోబిలంలో ఉదయం ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి భూదేవి అమ్మవార్లు శ్రీ యోగ నృసింహ గరుడ విమానంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. అహోబిల మఠం పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ సమక్షంలో ప్రధాన అర్చకులు వేణుగోపాల చార్యులు, అర్చక బృందం ఉత్సవమూర్తికి పూజలు నిర్వహించారు. అనంతరం అహోబిలం మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో అహోబిలం మఠం చేరుకున్న శ్రీ ప్రహ్లాద వరద స్వామి, అమ్మవార్లకు పీఠాధిపతి స్వామి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. రాత్రి ఉత్సవమూర్తిని అలంకరించి హనుమంత వాహనంపై కొలువుంచి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అహోబిలం మాడ వీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. గరుడాద్రి పర్వతాన కొలువుతీరిన అహోబిలేసుడు రాముని రూపంలో కారంజ నరసింహస్వామిగా ఆంజనేయ స్వామికి దర్శనమిచ్చారు.. దీనికి సూచికగా హనుమంతుడి పై జ్వాల నరసింహ స్వామి విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తారని అర్చకులు తెలిపారు.



దిగువలో గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గ్యాస్ ధర పెంపును ఉపసంహరించుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - నంద్యాల

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ మూడేళ్ల కాలంలో కేంద్రం విపరీతంగా గ్యాస్ ధర పెంచిందని, దీనివలన పేద మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో పెంచిన ధరలు చాలదన్నట్లు మళ్లీ ఇప్పుడు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్‌పై రూ. 50, కమర్షియల్‌పై రూ.350 పెంచడం సరైంది కాదన్నారు. గ్యాస్ ధర పెంపు దలను తక్షణమే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీక రించి ఆందోళన చేపట్టాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దుర్మార్గమైన పాలన సాగిస్తోందని, ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అధికార పార్టీ అభ్యర్థులే ఉండాలని చూస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విమర్శించారు. అధికార పార్టీ దౌర్జన్యాలను, అక్రమాలను ఎదుర్కొని పిడిఎఫ్ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల పట్టణంలో పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల పిడిఎఫ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన సమావేశానికి పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజుతో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. డబ్బు, దౌర్జన్యాలతో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకోవాలని చూస్తున్నారని, సిఎం కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో ఉన్న ముఖ్యమంత్రులు ఎవరు కూడా ఉపాధ్యాయులు, పట్టభద్రుల జోలికి రాలేదని, ఈ సిఎం జగన్మోహన్ రెడ్డి కలుషితం చేస్తున్నారన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో దుర్మార్గంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులతో అర్జీ కూడా తీసుకోని మూర్ఖపు ముఖ్యమంత్రి అని విమర్శించారు. వైసిపి అధికార పార్టీ ఆగడాలని అడ్డుకునేది ఒక వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలేనని అన్నారు. రాష్ట్రంలో ప్రమాదకరమైన పాలన సాగుతుందని, ఈ పాలనను అంతమొందించాలంటే మేధావులు, పట్టభద్రులు ఆలోచించి పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఉపాధ్యాయులు, పట్టభద్రులు రాకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారన్నారు. నాలుగేళ్ల కాలంలో నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండరు ఎలా ఉంటుందో తెలియదని, సిఎం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం చెందారన్నారు. సాధారణ ఎన్నికలను తలపించేలా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి.లక్ష్మణ్, కెఎండి గౌస్, ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి హెచ్ తిమ్మన్న, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, జె సుధాకర్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజకీయ


పార్టీల ప్రతినిధులు సహకరించాలి : కలెక్టర్



రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

పట్టభద్ర, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ కోరారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 61 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు, 30 ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రాలు, 3 స్థానిక సంస్థలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తామన్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందని, ఎన్నికల ఏజెంట్లు గంట ముందే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల్లో తమ ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. ఎన్నికలలో ఓటు వేసే ఓటర్లకు ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేస్తామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పేపర్ బ్యాలెట్ సిస్టం ఉంటుందని, పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోను, పెన్నులు తీసుకురాకూడదన్నారు. ఉదా రంగు స్కెచ్ పెన్‌తో మాత్రమే ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు ప్రవర్తించకూడదన్నారు. పోలింగ్ రోజు బయట ప్రాంతాల్లో ఎవరూ కాన్వాస్ చేయరాదన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి, డిఆర్‌ఓ పుల్లయ్య, సిపిఎం ప్రతినిధి రమేష్ కుమార్, సిపిఐ తరపున రమేష్ బాబు, రంగనాయుడు, వైసిపి అమృత రాజ్, టిడిపి నరేంద్ర కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రియాజ్ భాష తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

వాల్మీకి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల బస్టాండ్ సమీపంలో వాల్మీకి గుడి నిర్మాణం కోసం వాల్మీకి మండలాధ్యక్షుడు ఉలవల నరసింహుని ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, పేరం సూర్యనారాయణ రెడ్డి, పేరం నందకిషోర్ రెడ్డి, టిసి వెంకటరాముడు, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, బంగి హుస్సేనయ్య, వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

మధుసూదన్‌ను గెలిపించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ఈనెల 13న జరిగే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధు సూధన్‌కు ఎంపిటిసిలు, జడ్పిటిసిలు ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో జిల్లా స్థానిక సంస్థల వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో మద్దతు ఇచ్చి తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బనగానపల్లె నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీ తెప్పిస్తామన్నారు. స్థానిక సంస్థల శాసనమండలి అభ్యర్థి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎంపిటిసిలు, జడ్పిటిసిలు తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి ఆవుకు కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, కర్నూలు పట్టణ 41వ వార్డు కౌన్సిలర్ శ్వేతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేని కలిసి మద్దతు ఇవ్వాలని కోరుతున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ మధుసూదన్

బలవంతపు భూసేకరణ తగదు : సిపిఎం

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామ పరిధిలో ఉన్న జయ జ్యోతి సిమెంట్ పరిశ్రమకు రైల్వే లైన్ కోసం రైతుల భూములను వారి అంగీకారం లేకుండా బలవంతంగా సేకరణ, సర్వే చేయడం సరైంది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా నాయకులు సుధాకర్ తీవ్రంగా ఖండించారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పరిశ్రమకు భూములు తీసుకోవాలంటే రైతులను సమావేశపరిచి 2013 భూసేకరణ చట్టం ప్రకారం వాటి విలువ ఇచ్చి, అంగీకారంతోనే సర్వే చేయాలన్నారు. రైతుల అంగీకారం లేకుండా పోలీస్ పహారాలో బలవంతంగా అధికారులు సర్వే చేయడం తగదన్నారు. రైతుల పక్షాన సిపిఎం నిలబడుతుందని తెలిపారు. మహా సిమెంట్ యాజమాన్యం ఇష్టానుసారంగా క్లషర్‌ను టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా పట్టణంలో తిప్పడం వల్ల ప్రజలు కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పాతపాడు, మీరాపురం గ్రామాలకు సంబంధించిన వందల ఎకరాల్లో మైనింగ్‌ను అక్రమంగా తవ్వుకుంటున్నారని అన్నారు. భూములు కోల్పోయిన స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం రస్తా వదలకుండా కంచెలు వేసి రైతులను పొలాలకు వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల్లో పరిశ్రమ వల్ల కాలుష్యానికి గురవుతున్నా ఎటువంటి వైద్య సదుపాయాలు, నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం లేదన్నారు. దీనిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతులతో పాటు ఇతర సంఘాలను కలుపుకొని సిపిఎంగా పరిశ్రమ దగ్గర ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం నాయకులు వెంకటసుబ్బయ్య, అర్జున్ బాషా, దస్తగిరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు సుధాకర్

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- అరెస్టులు చేసిన చోటే ధర్నాలు చేయండి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. టిడ్కో గృహాలను లబ్ధిదారులకు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నేడు విజయవాడ కేంద్రంలో ధర్నా నిర్వహిస్తుండగా ముందస్తు అరెస్టులు చేయడం పిరికిపంద చర్య అని ఆరోపించారు. బుధవారం నంద్యాలకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. పత్తికొండ, కర్నూలు, రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో ఎక్కడ పోలీసులు అరెస్టు చేసినా అక్కడే పార్టీ నాయకులు, శ్రేణులు ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అరెస్టులకు ఎవరూ భయపడవద్దని, ప్రభుత్వంలో కదలిక వచ్చే వరకు ఈ నిరసనలు, ధర్నాలు కొనసాగిస్తామన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇస్తున్న రూ.1,50,000 సరిపోవని, 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, సిమెంటు, ఇసుక, ఇటుకలను ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ నేపథ్యంలో చేస్తున్న ధర్నాను ప్రభుత్వం గుర్తించి చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించాలే గాని అరెస్టులతో బెదిరిస్తే ఎవరూ భయపడరని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్ పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న రామకృష్ణ

'సెవెన్ హిల్స్'లో కీళ్ల మార్పిడి వైద్య సేవలు

- ఆర్థోపెడిక్ విభాగం ప్రారంభం
- ఘనంగా 8వ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, ఆర్థోపెడిక్ విభాగంలో కీళ్ల మార్పిడి చికిత్సలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సెవెన్ హిల్స్ ఆసుపత్రి ఎండి మారుతీ కుమార్ పేర్కొన్నారు. ఆసుపత్రి 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆర్థోపెడిక్ విభాగాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మారుతీ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో గత ఏడేళ్లుగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, చెవి, ముక్కు విభాగాల్లో వైద్యసేవలు అందించామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంత వాసులకు మెరుగైన వైద్యసేవలు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో అత్యధికంగా మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్నారని, ఆ బాధను భరించలేక కీళ్ల మార్పిడి చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో హైద్రాబాదు, చెన్నై నగరాలకు వెళ్లి కీళ్ల మార్పిడి చూసుకునే వారని, ఇకపై అంత దూరం వెళ్లకుండా నంద్యాలలోని సెవెన్ హిల్స్ ఆసుపత్రిలోనే ఈ సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్థోపెడిక్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు కిరణ్ కుమార్ కీళ్ల వాతం, కీళ్ల మార్పిడి తదితర ఆర్థోపెడిక్ సేవలు అందిస్తారని తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌,ఎస్, ఫీజు రీయంబర్స్‌మెంట్ చేయడానికి 25 కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామని వెల్లడించారు. మూడేళ్ళ క్రితం 100 మందికి కీళ్ల మార్పిడి ఉచితంగా చేశామని, అలాగే గ్యాస్ట్రో ట్రీట్‌మెంట్ అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు కొందరికి ఈ ఏడాది కీళ్ల మార్పిడి ఉచితంగా అందిస్తామని చెప్పారు. సూపర్ స్పెషాలిటీ ఆర్థోపెడిక్ వైద్యసేవలు పట్టణ, గ్రామీణ ప్రాంతవాసులు ఉపయోగించుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న ఎండి మారుతి కుమార్



ఆర్థోపెడిక్ సేవలు అందిస్తున్న డాక్టర్ కిరణ్ కుమార్



పూజలో పాల్గొన్న బిసి దంపతులు

విగ్రహ ప్రతిష్ట వేడుకలో బిసి దంపతులు

ప్రజాశక్తి - కోవెలకుంట్ల : పట్టణంలోని జమ్మలమడుగు రోడ్డులో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట, ఆలయ ప్రారంభ వేడుకలకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి, ఆయన సతీమణి బీసీ ఇందిరా రెడ్డిలు హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం నాగేశ్వర్ రెడ్డి, గడ్డం అమర్నాథరెడ్డి, బిసి వ్యక్తిగత కార్యదర్శి మురళి, కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయండి

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని ఆయా గ్రామాలలో జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపిడిఓ మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ఎర్రగుడిదిన్నె, మాచినేనిపల్లి గ్రామాలలో జగనన్న కాలనీలలో నిర్మాణంలో ఉన్న గహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఉగాది నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేయించాలన్నారు. ఆర్డబ్ల్యుఎస్ ఏఈ ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి జయరాముడు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని ముస్లిం మత పెద్దలు తెలిపారు. పట్టణంలోని లింగందిన్నె రోడ్డులో ఉన్న ఈద్గాలో రంజాన్ మాసం ధార్మిక అవగాహన సదస్సు ఇస్తేమా కార్యక్రమం ఆళ్లగడ్డ మండల ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్, మత పెద్ద అమీర్ భాష ఆధ్వర్యంలో జరిగింది. మత పెద్దలు మౌలానాలు అబ్దుల్ సత్తార్ సాహెబ్, జుబేర్ సాహెబ్, జాకీర్ సాహెబ్ , రఫీ సాబ్, మహమ్మద్ సలీం, అక్బర్ సాబ్, ముక్తి అబ్దుల్ అజీజ్, మౌలానా యాసిన్ మొదలగు ధార్మిక గురువులు సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో కుల మతాలకతీతంగా హిందూ సోదరులు హాజరై సంఘీభావం తెలిపారు.



ప్రార్థనలు చేస్తున్న ముస్లిములు



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ముఖ్యమంత్రి హామీలు ఏమయ్యాయి : టిడిపి

ప్రజాశక్తి-డోన్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలలో సిపిఎస్‌రద్దు, ప్రతి జనవరి నెలలో ఇస్తానన్న జాబ్ క్యాలెండర్ ఏమైందని టిడిపి నంద్యాల పార్లమెంటు ఇంఛార్జ్ మాండ్ర శివానందరెడ్డి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి , డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్సీ పరిశీలకులు శావల దేవదత్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ ప్రశ్నించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం టిడిపి డోన్ కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో, డోన్ శ్రీ వేంకటేశ్వర కాలేజీ, శ్రీసుధ స్కూల్‌లో పట్టభద్రులతో నాయకులు మాట్లాడారు. నిరుద్యోగులకు ఉపాధి , నిరుద్యోగభృతి ఎందుకు ఇవ్వడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వానికి బుద్ధి రావాలంటే పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతగా 1 ఓటు వేసి గెలిపించాలని కోరారు. డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, మాజీ ఎంపిపి దేవరబండ వెంకటనారాయణ గౌడ్, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, డోన్ నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఆలా మల్లిఖార్జున రెడ్డి , రాష్ట్ర తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ కమిటీ సభ్యులు అడ్వకేట్ మధుసూదన్ గౌడ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ మండలం టిడిపి ఉపాధ్యక్షులు మిద్దపల్లె గోవిందు, అడ్వకేట్ లక్ష్మిశెట్టి కృష్ణ ప్రసాద్ ,బిసి సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్ పాల్గొన్నారు.

నేషనల్ రోయింగ్‌లో ప్యాపిలి విద్యార్థి ప్రతిభ

- రెండు గోల్డ్ మెడల్స్ కైవసం

ప్రజాశక్తి -ప్యాపిలి



గోల్డ్ మెడల్స్ సాధించిన వెంకటనారాయణ

జాతీయ స్థాయి రోయింగ్ పోటీల్లో ప్యాపిలి యువకుడు వెంకట నారాయణ ప్రతిభ కనభరచి, రెండు బంగారు పతకాలు కైవసం చేసుకున్నాడు. మహారాష్ట్ర పూణేలో జరిగిన జాతీయ స్థాయి రోయింగ్ పోటీల్లో ప్యాపిలి పట్టణానికి చెందిన వెంకట నారాయణ పాల్గొని ప్రతిభ కనపరిచాడు. ఫిబ్రవరి నెలలో ఏడు రోజుల పాటు జరిగిన పోటీలకు ఉత్తరప్రదేశ్, హరియాణా, మహారాష్ట్ర, వెస్ట్ బెంగాల్, ఆర్మీ రెడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. 2000 మీటర్ల దూరాన్ని 8 నిమిషాలు 14 సెకండ్ల, 500 మీటర్ల దూరాని ఒక నిమిషం 50 సెకండ్ లో చేరుకొని వెంకట నారాయణ రెండు బంగారు పతకాలు సాధించాడు. ప్యాపిలి పట్టణ ప్రజలు క్రీడాకారుడిని అభినందించారు.

స్టేట్ స్పీడ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా ఇమ్మానియేల్

ప్రజాశక్తి - వెలుగోడు



వెలుగోడు పట్టణానికి చెందిన లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఎంఎఫ్ ఇమ్మానియేల్ స్టేట్ స్పీడ్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎంపికయ్యారని ఆ పాఠశాల హెచ్‌ఎం ప్రశాంత తెలిపారు. బుధవారం కరస్పాండెంట్ ఇమ్మానుయేల్ మాట్లాడుతూ స్పీడ్ బాల్ అసోసియేషన్ 2011 వరకు నిర్వహించారని కొన్ని అనివార్య కారణాల వలన కమిటీ కొనసాగించలేకపోయిందని మరల నూతన కమిటీని ఎన్నుకున్నారని తెలిపారు. అందులో భాగంగానే ప్రెసిడెంట్ గా గుంటూరుకు చెందిన సత్యనారాయణమూర్తి ఎన్నికయ్యారని తెలిపారు. నెల్లూరుకు చెందిన బి మాధవ్ ఆర్గనైజర్ సెక్రెటరీ వ్యవహరించారని తెలిపారు. కృష్ణా జిల్లాకు చెందిన శ్రీనివాసరావు ను జనరల్ సెక్రెటరీ ఎన్నుకున్నారని అన్నారు.

అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోండి : సిడిపిఓ

ప్రజాశక్తి - బేతంచెర్ల

మాత శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్వాడి సేవలను ప్రజలు చేసుకోవాలని ఐసిడిఎస్ బనగానపల్లె ప్రాజెక్ట్ సిడిపిఓ ఉమామహేశ్వరమ్మ అన్నారు. బేతంచెర్ల మండల పరిధిలోని బుగ్గానపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్-1 నూతన కేంద్రాన్ని సిడిపిఓ ఉమామహేశ్వరమ్మ బుధవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ దాదాపు 3 దశాబ్దాల కాలంగా అంగన్వాడి స్కూల్ కు సొంత భవనం లేక చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని, స్థానిక నగర పంచాయతీ అధికారులు మండల విద్యాధికారులు చొరవతో అంగన్వాడి కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. బాలింతలు, గర్భిణీలకు ఆహారంతో పాటు ఆరోగ్య విషయంలో తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జి. షేభారాణి,సరస్వతి ఏఎన్ఎం అమల ఆశ వర్కర్లు సరోజమ్మ లక్ష్మీదేవి తిరుపాలమ్మ మల్లేశ్వరి నూతమ్మ, లబ్ధిదారులు భువనేశ్వరి శిరీష మొబిన పర్వీన్ జ్యోతి ఓబులమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలోని ఇస్కాల గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాల నందు విద్యార్థులకు పాములపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు టీబీ యూనిట్ సూపర్వైజర్ చెరుకు రవికుమార్ క్షయవ్యాధి లక్షణాలు వివరించారు. 15 రోజులు మించి దగ్గు,జ్వరము,ఆకలి మందగించడం, బరువు తగ్గుతున్న క్షయవ్యాధిగా అనుమానించి గళ్ళ, ఛాతి ఎక్స్-రే పరీక్షలు చేయించు కోవాలని సచించారు. ఆర్.టి.పి.సి.ఆర్‌లో గళ్ళ పరీక్ష ద్వార తొలి దశలోనే వ్యాధిని గుర్తించ వచ్చు అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయవ్యాధికి ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. విద్యార్థులు పౌష్టికాహారం, శారీరక శుభ్రత,పరిసరాల శుభ్రత, వ్యాయామం శ్రద్ధవహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేదవతి, యం.ఎల్.హెచ్.పి సింధూర, హెల్త్ అసిస్టెంట్ డి. మరియమ్మ,ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ చెరుకు రవికుమార్

శనగలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - ఆత్మకూరు

రైతులు పండించిన సెనగలను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి. రమేష్ కుమార్, ఎ. రాజశేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లాలో 24 మండలాల్లో ఒక లక్ష 683 ఎకరాల్లో 27 వేల 595 మంది రైతులు శనగ పంటను వేస్తే.. 54,524 టన్నులు దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. కానీ 14 వేల టన్నులకు మాత్రమే కొనుగోలుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అధికారులు ప్రకటించడం దారుణం అన్నారు. గత 20 రోజులుగా గ్రామాలలోశనగ పంట కోతలు జరుగుతున్నాయి. రైతుల దగ్గర ఉన్న సెనగలన్నిటిని కొనుగోలు చేయాలని అన్నారు. ఒకవైపు రైతుల వద్ద ఉన్న ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని గతంలో ముఖ్యమంత్రి ప్రకటిస్తే అధికారులేమో తమకు అనుమతి వచ్చిందని, 14000 టన్నులు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. గ్రామాల్లో ప్రైవేట్ వ్యాపారస్తులు 4500 లోపు మాత్రమే క్వింటాలు కొనుగోలు చేసి రైతులను దోపిడీ చేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా అతివృష్టి, అనావృష్టితో పంటలు పండక, పెట్టిన పెట్టుబడిచేతికిరాక నష్టపోయిన టువంటి రైతన్నలు ఉన్నటువంటి సందర్భంలో కాపాడాల్సిన ప్రభుత్వం రైతుల బ్రతుకులను ప్రైవేటు వ్యాపారులకు అప్పజెప్పడం అన్యాయం అని అన్నారు. వెంటనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అన్ని గ్రామాలలో రైతుల దగ్గర ఉన్న శనగలు అన్నిటినికొనుగోలు చేసి రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. **మిడ్తూరు :** ఆర్‌బికెల ద్వారా సెనగలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకులు ఏఓ పీరు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యుడు వి రామకృష్ణ, వి నాగరాజు, వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబులేష్, సిఐటియు తాలూకా కార్యదర్శి లింగస్వామి మాట్లాడారు. గత నెల 25వ తేదీ కొనుగోలు చేస్తామని ప్రకటించి వారం రోజులు కావస్తున్న నేటికీని ఆర్బికే సెంటర్లకు సొసైటీల ద్వారా గోనె సంచులు ట్యాగులు అందించలేదన్నారు. అనంతరం ఏఏవో పీరు నాయక్ మాట్లాడుతూ సెనగలు కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

స్టేడియం పనులు పూర్తి చేయాలి : సిఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

ఈనెల చివరికంత స్టేడియం పనులు పూర్తి చేయలని స్పోర్ట్స్ అథారిటి సిఇఒ పివి రమణ అన్నారు. బుధవారం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నందికొట్కూరు జీవన జ్యోతి హైస్కూల్ సమీపాన నిర్మాణం చేపడుతున్న ఇండోర్ స్టేడియాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటి సిఇఒ పివి రమణ మాట్లాడారు. నందికొట్కూరు, పగిడ్యాలలో నిర్మాణం చెపడుతున్న ఇండోర్ స్టేడియాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణంలో నాసిరకానికి తావులేకుండా నాణ్యతతో నిర్మాణం పనులు చేపట్టా లన్నారు. మార్చి చివరికంత పూర్తి చేస్తే ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభానికి అవకాశం ఉందన్నారు. కాబట్టి త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శాప్ డిఇ రంగయ్య, పోలిప్ హౌసింగ్ కార్పోరేషన్ డిఇ సుదర్శన్‌బాబు, ఎఇ స్వామిరెడ్డి,మాజి జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న, పల్లే సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



స్టేడియని పరిశీలిస్తున్న సిఇఒ పివి రమణ

ఉద్యమ అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఉద్యోగ, ఉపాధ్యాయ, సిపిఎస్ రద్దు కోసం, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ కోసం, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు టైం స్కేల్ కోసం, నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం, పెన్షనర్స్ హక్కుల పరిరక్షణ కోసం, రాజకీయ, వికలాంగుల, సామాజిక న్యాయం కోసం పోరాటం చేసే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు ఏ.రణధీర్, సిఐటియు పట్టణ కార్యదర్శి రాం నాయక్, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్, సిఐటియు పట్టణ నాయకులు నారాయణమూర్తి, గణపతిలు కోరారు. బుధవారం పట్టణంలోని వెంగల్ రెడ్డి నగర్ అర్బన్ కాలనీ అశోక్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని కురుకుంద కొట్టాల చెరువు, వడ్ల రామాపురం గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, ఏపీ గిరిజన సంఘం డివిజన్ కార్యదర్శి శివ నాయక్, తదితరులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులను గెలిపించాలన్నారు. **కొత్తపల్లి :** పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బొల్లు ప్రసాద్ యాదవ్ కోరారు. మండలంలోని వీరాపురం, గువ్వలకుంట్ల పాలెం, చెరువు, బండి నాయిని, పాలెం, తదితర గ్రామాల్లో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అధికార ప్రతిపక్ష పార్టీలకు పట్టం కడితే శాసనమండలిలో సమస్యలను విస్మరించి అలంకారప్రాయంగా ఉంటారన్నారు. **పాములపాడు :** పోతుల నాగరాజును గెలిపించాలని పాములపాడు మండల కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు సామన్న, వెంకటేశ్వరరావు ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యల పట్ల మాట్లాడే నాగరాజుకు ఓటు వేయాలని వారు కోరారు. **ప్యాపిలి :** ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకలు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను ఎమ్మెల్సీలుగా గెలిపిం చాలని ప్రజా నాట్య మండలి జిల్లా కన్వీనర్ నాగరాజు, సీఐటీయూ నాయకులు నక్కి శ్రీకాంత్, డివైఎఫ్ఐ, ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విజయ్, అశోక్, సునీల్ అన్నారు. జలదుర్గం, మాదవరం, రామక్రిష్ణ పురం, గార్లదిన్నె,అలెబాద్, అలెబాద్ తాండా, ముని మడుగు, రాచర్ల, బొంచెరువు పల్లె, నేరేడు చర్ల, సీతమ్మ తాండా, బూర్గల, కొమ్మమర్రి, సిద్దనగట్టు, గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. **నందికొట్కూరు :** సామాన్యులు ఎమ్మెల్సీ పదవులకు ఎన్నిక అయితే ప్రజాస్వామ్యానికి మనగడం ఉంటుందని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నాడు ఆయన హాస్పిటల్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్జీవోస్ తాలూకా కార్యదర్శి సత్య నారాయణ, ఎక్రే డాక్టర్ నవీన్, నరేష్, మెడికల్ హెల్త్ కృష్ణ మూర్తి, స్టాఫ్ నర్స్ శారద, వాచ్మెన్ సురేంద్ర పాల్గొన్నారు. **బండి ఆత్మకూరు :** మండలంలోని పార్నపల్లే గ్రామంలో డాక్టర్ పోతుల నాగరాజును గెలిపించాలని సిఐటియు జిల్లా నాయకుడు రత్నమయ్య, డివైఎఫ్ఐ నాయకుడు రాజేష్, వ్యకాసం నాయకులు డేవిడ్, సిఐటియు మండల నాయకుడు రాజు ప్రచారం చేశారు. **సిరివెళ్ల :** ఈ నెల 13న జరిగే ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్, యుటిఎఫ్, ఎస్‌టియు మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులు కత్తి నరసింహ రెడ్డిని, పోతుల నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పివి.ప్రసాద్ కోరారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహ రెడ్డి, పోతుల నాగరాజు నిరంతరం ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా వికాసం, విద్యా రంగం అభివృద్ధి కోసం శ్రమిస్తారని, వారిని గెలిపించుకోవాలని కోరారు.



ప్రచారం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

హామీలు నెరవేర్చడంలో సిఎం జగన్ విఫలం : టిడిపి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి శ్రీశైలం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు బి మల్లేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం బండి ఆత్మకూరు మండల కేంద్రంలో రాష్ట్రానికి ఇదేం కర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని అధిక ధరలు పెంచి సామాన్యులపై భారం పెంచారని అన్నారు.కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జాకీర్ ఖాన్, నర్ల నాగేశ్వర్ రెడ్డి, జాలి నందయ్య, కొత్తూరయ్య పాల్గొన్నారు.

రక్తహీనత పిల్లలకు స్కాలర్స్ స్కూల్ శివప్రసాద్ చేయూత

ప్రజాశక్తి - నందికొట్కూరు

అంగన్వాడి కేంద్రంలోని రక్తహీనత కలిగిన చిన్నారులకు తన వంతుగా చేయూతనిచ్చేందుకు పట్టణంలోనే స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ కాలూరి శివప్రసాద్ ముందుకు వచ్చారు. బుధవారం పట్టణంలోనే 27వ అంగన్వాడి కేంద్రాన్ని ఆయన సందర్శించి రక్తహీనత కలిగిన పిల్లల వివరాలు తెలుసుకొని వారికి మంచి పోషకాహారం రాగి పిండి, పెసలు, అలుసందలు, చిక్కీలు, అరటి పండ్లు కేంద్ర నిర్వాహకులకు అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆశీర్వాదమ్మ, మహిళా పోలీస్ భవిత రోషన్, అంగన్వాడీ కార్యకర్త జి పుష్పలత, ఆయా చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



5న రంగాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - బేతంచర్ల

మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఈనెల 5వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు బేతంచెర్ల మండలం రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జశ్వంత్ కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో డోన్ సౌత్ వెస్ట్ మైనింగ్ కంపెనీ వారు కంటిచూపు సమస్య ఉన్నవారికి ఉచితంగా సేవలు అందించి అవసరమైతే కంటి ఆపరేషన్ తో పాటు కంటి అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

సచివాలయ కన్వీనర్లతో పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి - నందికొట్కూరు



ప్రజల సమస్యలు తక్షణ పరిష్కారమే లక్ష్యంగా నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులతో పింఛన్లను బుధ వారం నందికొట్కూర్ పట్టణంలో పంపిణీ చేశారు. 2వ వార్డ్ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజల మన్ననలు పొంది ప్రభుత్వానికి పేరు ప్రఖ్యాతలు సంపాదించి పెట్టాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ముజీబ్, రహంతుల్లా, అజం వార్డ్ వాలంటీర్లు వార్డ్ హెల్పర్స్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వెన్నపూస రవీంద్రారెడ్డి తరుపున వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - పగిడ్యాల

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నుపుస రవీంద్రరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెల్పించాలని మాజి జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచు పెరుమాళ్ళ శేషన్న పట్టభద్రులను కోరారు. బుధవారం పగిడ్యాలలో ఇంటింట తిరిగి ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి పనుల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పల్లే సత్యనారాయణరెడ్డి, ఆర్‌జిఎం రెడ్డి, లక్ష్మీనారయణరెడ్డి,నారయణరెడ్డి,సుదీర్,శివ పాల్గొన్నారు. **సంజామల :** రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నుపూస రవీంద్రారెడ్డికి మద్దతు తెలిపి మార్చి 13న జరిగే పోలింగ్‌లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైసిపి కార్యకర్త సూదుల ఉపేంద్ర రెడ్డి, దారెడ్డి సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సూదుల హరినాథ్ రెడ్డిలు పట్టభద్రులను కోరారు. బుధవారం మండలంలోని పేరుసోమల, రెడ్డిపల్లి, సంజామల, గిద్దలూరు గ్రామాలలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి బలపరిచిన అభ్యర్థి వెన్నుపూసల రవీంద్రారెడ్డికి ఓటు వేయాలని కోరారు.



పగిడ్యాల: ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

భూమిరెడ్డి గెలుపునకు టిడిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - బనగానపల్లె

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిడిపి మద్దతుతో పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కంకర గుర్రెడ్డి జూనియర్ జూనియర్ డిగ్రీ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే ప్రచారం నిర్వహించారు. భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శ్రీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బుర్రానుద్దీన్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు రాయలసీమ సలాం, పక్కిరా రెడ్డి, యాగంటిపల్లి ఉపసర్పంచ్ మౌలీశ్వర రెడ్డి, అర్వింద్, తదితరులు పాల్గొన్నారు. **అవుకు :** త్వరలో జరగబోయే పశ్చిమ ప్రాంత రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని టిడిపి నాయకులు కోరారు. అవుకు మండల నాయకులు వెంకట రాముడు నాయక్, తిక్కన్న ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, సచివాలయాల్లో ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జయశివుడు, సాత్రి రాజు,భాస్కర్, దేవేంద్ర నాయక్ పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని టిడిపి మండల నాయకులు కోటపాడు శివరామిరెడ్డి కోరారు. మండలంలోని కమ్మువారిపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు రామదాసు, నరసింహుడు, భార్గవ్ పాల్గొన్నారు. **డోన్ :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని టిడిపి నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్సీ పరిశీలకులు శావల దేవదత్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, టిడిపి నాయకులతో కలసి డోన్ పట్టణంలో కోర్టు,ఎమ్మార్వో ఆఫీస్,ఎండిఒ ఆఫీస్,ఫైర్ స్టేషన్, పోలీస్ స్టేషన్, ఆర్‌డిఓ ఆఫీస్, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్, పోస్ట్ ఆఫీస్, ఒనిరో స్కూల్ నుందు పట్టభద్రులను కలిసి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతగా 1 ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ మండలం టిడిపి బిసి సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, డోన్ మండలం టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షులు జిలేబి ధను, తెలుగు యువత కమిటీ నాయకులు ప్రవీణ్ రెడ్డి, ఐటిడిపి వినయ్ చౌదరి,డోన్ పట్టణ టిడిపి కార్యదర్శి నాగేంద్ర, డాన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధర్ రెడ్డి

డోన్ పట్టణంలో 7,8,9వార్డుల నందు డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డిలు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు యూనిట్ ఇంఛార్జ్ గురుస్వామి,సర్దార్,తెలుగు యువత కమిటీ నాయకులు హరిప్రసాద్ రెడ్డి,చీనిపండ్ల వెంకటరాముడు,సుధ పాల్గొన్నారు. **ఆత్మకూరు:** పట్టణంలో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తరపున టిడిపి ఆర్టిఎస్ జోనల్ ఇంచార్జ్ మోమిన్ ముస్తఫా ప్రచారం చేశారు. ఆత్మకూరు పరిసరాల్లోనే ప్రభుత్వ ఉద్యోగులు, పట్టభద్రులు, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, తిరిగి భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్, తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు గౌస్ మాలిక్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు మనోహర్,ఆరో వార్డు టిడిపి ఇన్చార్జ్ ఇలియాస్, గఫూర్, జాకీర్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి కోరారు. మండలంలోని రాంపల్లి పెద్ద భోజనం చిన్న భోజనం, మద్దూరు నగల పాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ ఉపాధ్యక్షురాలు సేజ్నారెడ్డి, టిడిపి నాయకులు లక్ష్మీరెడ్డి కుమార్ ఓట్లేసు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని బేతంచెర్ల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఉన్నము ఎల్ల నాగయ్య కోరారు. మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు నల్లారెడ్డి లొడ్డ శేఖర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఉన్నం సుధాకర్ రమేష్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, ముస్లిం మైనార్టీ నాయకులు జాకీరుల, బిగ్ తిమ్మయ్య, పుల్లయ్య, జమ్ములయ్య, వారాల రాముడు, రామదయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.



వన్నె ప్రాణుల మాంసాన్ని స్వాధీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు

వేటగాళ్లకు బలైన వన్యప్రాణులు

ప్రజాశక్తి - వెలుగోడు

వెలుగోడు అటవిశాఖ ప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చులో వన్యప్రాణులు బలైన సంఘటన చోటుచేసుకుంది. బుధవారం నంద్యాల వెలుగోడు ఇంచార్జ్ అటవిశాఖ రేంజ్ అధికారి పట్టాభి, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపిన వివరాలు ప్రకారం.. అజ్ఞాత వ్యక్తుల సమాచారం మేరకు వెలుగోడు పట్టణంలోని ఓ మామిడి తోటలో కొందరు వన్యప్రాణులను వేటాడి వాటిని మాంసం ముక్కలుగా చేస్తున్నారన్న సమాచారం మేరకు అక్కడి చేరుకున్నారు. ఆ ప్రాంత సమీపంలో చేరుకోగానే అక్కడి నుండి అందరూ అప్పటికే పరారయ్యారు. అక్కడే వదిలేసిన వన్యప్రాణుల మాంసాన్ని, ఆనవాళ్లను పరిశీలించగా రెండు నుంచి మూడు నెలల లోపు దుప్పుల జాతికి చెందిన పసిపిల్లలుగా గుర్తించారు. వేటాడిన నేరగాళ్లు ఎవరైనా వదిలే ప్రసక్తి లేదని తెలిపారు. వన్నె ప్రాణులను సంరక్షించడం కోసం మరింత సిబ్బందిని పెంచుతున్నట్లు తెలిపారు. సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు, శివ నాగయ్య, బీట్ ఆఫీసర్లు ఈరన్న వెంకటేశ్వర్లు ఆనందరాజు పాల్గొన్నారు. వన్నె ప్రాణుల రక్షణ కొరకు సమాచారాన్ని 9494737022 నెంబర్లకు తెలపాలని కోరారు.

లోకేష్ పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి - చాగలమర్రి



సంఘీభావం తెలుపుతున్న బీసీ సెల్ జిల్లా స్పోప్ పర్సన్ సల్లా నాగరాజు

తిరుపతి జిల్లా పాకాలలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రలో బీసీ సెల్ జిల్లా స్పోప్ పర్సన్ సల్లా నాగరాజు బుధవారం నాడు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సల్లా నాగరాజు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకి విపరీతమైన స్పందన ఉందన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సీఎం కావడం తధ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలియజేసిన వారిలో వీరం రెడ్డి, భాస్కర్ రెడ్డి, కాశినేని ఓబులేసు, చోటు బాల దస్తగిరి, అబ్దుల్లా, శివ, దస్తగిరి, బాబు, పవన్ తదితరులు ఉన్నారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - పాములపాడు

పేకాట రాయులను అరెస్టు చేసి వారి నుండి 28,080 రూపాయలు స్వాధీనపరచుకున్నట్లు పాములపాడు ఎస్సై అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని వానాల గ్రామ పొలిమేరలో కొంతమంది పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో బుధవారం నాడు ఎస్ఐ తమ సిబ్బంది వెళ్లి వారిని పట్టుకొని వారి వద్ద నుండి రూ.28,080 నగదు, రెండు మోటార్ సైకిల్స్, రెండు ఆటోలను సీజ్ చేసినట్లు చేశారు. ఈ పేకాట ఆటలో నందికొట్కూరు చెందిన దాసు, ప్రసాద్, మన్సూర్ వీపనగండ్ల చెందిన స్వాములు తుమ్మలూరు కు చెందిన గోవిందు దొరికినట్లు ఎస్ఐ తెలిపారు. మరి కొంతమంది పరార్‌లో ఉన్నారన్నారు.దీ దాడుల్లో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఎర్రన్న, కానిస్టేబుళ్లు కాజా, టవేశ్వర్ యాగంటి, రసూల్ పవన్ కుమార్ పాల్గొన్నారు.3

బేతంచర్ల ఎస్ఐగా శివశంకర్ నాయక్ బాధ్యతలు

ప్రజాశక్తి - బేతంచెర్ల



బేతంచర్ల మండల ఎస్‌గా శివశంకర్ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. బేతంచర్ల పోలీస్ స్టేషన్లో గతంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు నంద్యాల పట్టణ మూడో పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్సైగా విధులు నిర్వహించిన శివ శంకర్ నాయక్ బేతంచెర్ల పోలీస్ స్టేషన్ కు బదిలీ కావడం జరిగింది.

స్వయం ఉపాధితో ఆర్థిక పరిస్థితి మెరుగు : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పాములపాడు



స్వయం ఉపాధితో మహిళలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవచ్చని ఎంపీడీవో సుమిత్రమ్మ అన్నారు. పాములపాడులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యూత్ అండ్ అఫైర్స్ నెహ్రూ యువ కేంద్ర కర్నూలు వారి ఆర్థిక సహకారంతో సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ,ఎంబ్రాయిడరీ, వైరు బుట్టల అల్లకం శిక్షణలు పూర్తి చేసుకున్న మహిళలకు బుధవారం ఎంపీడీవో పి.సుమిత్రమ్మ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సేవా భారతి (వైఆర్డిఎస్) అధ్యక్షుడు ఎస్. షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరు కావాలి

ప్రజాశక్తి -పగిడ్యాల

ప్రతి సర్వసభ్య సమవేశానికి మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఎంపిడిఒ వెంకట రమణ అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ వెంకటరమణ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. ప్రతి సచివాలయంలో ప్రతి రోజు 3 గంటల నుంచి 5 వరకు స్పందన తప్పాకుండా నిర్వహించాలన్నారు. ఉపాధి పనులకు కూలీలను పెంచడానికి సర్పంచులు, ఎంపిటిసిలు సహకరించాలన్నారు. సచివాలయం 3 పరిదిలో ఎంఎల్‌హెచ్‌పిలు ఉన్నరని వారి ఎప్పుడు నియమించారని, సచివాలయనికి వారు ఎప్పుడు రాలేదని గ్రామ సభలు నిర్వహిస్తే మాకు ఎవరు మందులు ఇవ్వాడం లేదని ప్రజలు అడుగుతున్నారని కార్యదర్శి వెంకట సిహెచ్‌ఒను ప్రశ్నించారు. ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ఉపాధ్యాయులను నియమించాలని కోఆప్షన్ సభ్యుడు అస్లం బాష ఎంఇఒను అడిగగా.. జూన్ వరకు ఉంటుందని ఎంఇఒ అన్నారు. సచివాలయలలో విఆర్‌ఒలు ప్రజలకు అందుబాటులో లేరని వారిని ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా చర్యలు తీసుకోవలని ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, తహశీల్దార్ భారతిని కోరగా.. ప్రతి సచివాలయంలో అందుబాటులో ఉండేవింధంగా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు. జెడ్పిటిసి పుల్యాల దివ్య, తదితరులు మాట్లాడారు. ఇఒఆర్‌డి పుల్లయ్య, ఎఒ జ్యోతి కుమార్, ఎపిఒ మద్దిలేటి,ఎపిఎం శ్రీనివాసులు, పిఆర్ ఎఇ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాక్షురాలు పల్లే అరుణ్మా, ఎంపిటిసి గోపాల్ పాల్గొన్నారు.